సమగ్ర సమాచార పత్రిక

www.mudranews.in

# ముద్ర

హైదరాబాద్
గురువారం, 13.08.2026

www.mudranews.in | @mudranews

సంపుటి:13 సంచిక: 283
పేజీలు: 08 వెల: రూ. 5


## గరిష్ట స్థాయిలో గోదావరి
# జలాల వినియోగం
### నీటి పారుదల సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి...
- పరిహారం.. పునరావాసం చెల్లింపులు వేగవంతం చేయండి..
- గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుపై కన్సల్టెన్సీని నియమించండి..

03




## స్వాతంత్ర్యమే.. కానీ
# విభజన గాయం

02

### 1947, ఆగస్టు 15న జెండాలు ఎగిరాయి..
### కానీ సరిహద్దులపై స్పష్టత లేదు

- భారత్ భూభాగంపై కొనసాగిన ఉత్కంఠ
- స్వేచ్ఛ వచ్చింది.. కానీ దేశ భవిష్యత్తుపై అనిశ్చితి
- అటు పాక్, ఇటు భారత్ మధ్యలో సంస్థానాలు
- ఏ సంస్థానం ఎందులో చేరుతానంది..?

విభజన గాయాలతో పుట్టిన స్వతంత్ర భారత్‌పై స్పెషల్ స్టోరీ




## కాంగ్రెస్ రెబెల్స్
# రివర్స్ గేర్
## గులాబీ గూటికి మళ్లీ జంప్?
### కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో పెరుగుతున్న అసంతృప్తి

- పోచారం, దానం, మహిపాల్‌రెడ్డి సహా పలువురి వైఖరిపై చర్చ.. హామీలు, నిధులు, రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన
- అధికార పార్టీలోకి వెళ్లినా అనుకున్న స్థాయిలో పనులు జరగడం లేదన్న అసంతృప్తి..
- మళ్లీ కేసీఆర్‌తో టచ్‌లోకి వెళ్తున్నారన్న ప్రచారం
- ఫిరాయింపుదారులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పెద్దల అప్రమత్తత..

**ముద్ర డెస్క్ :**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచి అనంతరం కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు ఇప్పుడు తమ రాజకీయ నిర్ణయాలపై పునరాలోచన చేస్తున్నారన్న ప్రచారం జోరందుకుంది. అధికార పార్టీలోకి మారితే నియోజకవర్గాలకు భారీగా నిధులు వస్తాయని, పెండింగ్ అభివృద్ధి పనులు పరుగులు పెడతాయని, తమ రాజకీయ భవిష్యత్తుకు మరింత భరోసా ఉంటుందని భావించిన కొందరికి పరిస్థితులు అనుకున్నట్టుగా కనిపించడం లేదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

ఒకవైపు నియోజకవర్గాల్లో పెండింగ్ పనులపై ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెరుగుతుండగా.. మరోవైపు కాంగ్రెస్‌లో స్థానిక నాయకత్వంతో సమన్వయం, రాజకీయ ప్రాధాన్యత వంటి అంశాలు కూడా వారికి ఇబ్బందిగా మారుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కాంగ్రెస్‌లో కొనసాగాలా? లేక తిరిగి పాత గూటికి చేరాలా? అన్న దానిపై కొందరు ఎమ్మెల్యేలు అంతర్గతంగా ఆలోచిస్తున్నారన్న ప్రచారం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది.




### పోచారం వ్యాఖ్యలతో కలకలం

ఈ మొత్తం వ్యవహారంలో ప్రస్తుతం అత్యంత చర్చనీయాంశంగా మారిన పేరు బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన సమయంలో తన నిర్ణయం వెనుక వ్యక్తిగత ప్రయోజనాలు లేవని, కేవలం నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే పార్టీ మారానని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు.

తాజాగా కార్యకర్తల సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు మాత్రం రాజకీయంగా ప్రకంపనలు సృష్టించాయి. నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్న అసంతృప్తిని పోచారం బహిరంగంగానే వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా అధికారులు, మంత్రుల స్థాయిలో స్పందన ఆశించిన విధంగా లేదన్న భావన ఆయన వ్యాఖ్యల్లో కనిపించింది. పార్టీ మారే సమయంలో బాన్సువాడ నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని పోచారం గుర్తుచేసినట్లు సమాచారం. అయితే ఆ హామీలు అమలులో జాప్యం జరుగుతోందన్న అసంతృప్తి వ్యక్తం చేయడం ఇప్పుడు కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారింది.

మంత్రులకు ఫోన్లు చేసినా స్పందన రావడం లేదని, ముఖ్యమంత్రి స్థాయిలో చెప్పిన విషయాలు కూడా కింది స్థాయిలో అమలుకావడం లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తాయి. ఇదే సమయంలో పోచారం తిరిగి బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్న ప్రచారానికి కూడా ఇవే వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. అయితే ఆయన తిరిగి బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేదు.

పోచారం వ్యాఖ్యలు ఒక్కటే కాదు.. ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారశైలిపై కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలలో కొందరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా కనిపించడం, తమ నియోజకవర్గాల్లో సొంత రాజకీయ లెక్కలతో ముందుకు సాగడం, పాత పార్టీ నేతలతో సన్నిహితంగా మెలగడం వంటి పరిణామాలు చర్చకు వస్తున్నాయి.

ఇక ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు కూడా ఈ చర్చలో వినిపిస్తోంది. ఆయన ఇటీవల బీఆర్ఎస్ నాయకత్వంపై సానుకూల వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరిం మిగతా 02లో

# పార్టీల
## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరులో యువనేతల హవా
# యువ మంత్రం
### యువ మంత్రంతో ఎన్నికల బరిలో పార్టీలు
### గ్రాడ్యుయేట్ ఓటర్లే టార్గెట్..



- సామ.. రాకేష్ రెడ్డి చుట్టూ ఎమ్మెల్సీ రేసు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ.. యువ ముఖాల వేట
- ఓటర్ రిజిస్ట్రేషన్‌తో మొదలుకానున్న అసలు వార్
- ఉద్యోగాలు, యువత.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలక అస్త్రాలు

**ముద్ర డెస్క్ :**
తెలంగాణ రాజకీయాల్లో మరో ఎన్నికల సమరం తెరపైకి వస్తోంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించాయి. ఈసారి సీనియర్ నేతల కంటే యువత, విద్యావంతులు, సోషల్ మీడియాలో ప్రభావం ఉన్న నాయకులకే ప్రాధాన్యం ఇచ్చే దిశగా పార్టీలు అడుగులు వేస్తున్నాయి. గ్రాడ్యుయేట్ ఓటర్లు అధికంగా ఉండే ఈ నియోజకవర్గాల్లో యువ నేతలే బలమైన ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు.

**సామ.. రాకేష్ రెడ్డి చుట్టూ ఆసక్తి**
కాంగ్రెస్‌లో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్, అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. టీవీ డిబేట్లు, ఉద్యమాలు, సోషల్ మీడియా వేదికగా యువతలో గుర్తింపు తెచ్చుకున్నారు. హైదరాబాద్–రంగారెడ్డి–మహబూబ్‌నగర్ లేదా మెదక్ పరిధి నుంచి ఆయన పోటీ చేసే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ నుంచి బలమైన యువ ముఖంగా రాకేష్ రెడ్డి రేసులో ఉన్నారు. బిట్స్ పిలానీలో విద్యాభ్యాసం చేసిన ఆయన గత వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి లక్షకు పైగా మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించారు. స్వల్ప తేడాతో ఓడినప్పటికీ తన బలాన్ని నిరూపించుకున్న ఆయన.. మిగతా 02లో

# ఎనుముల హబ్స్
### సీఎం రేవంత్ ఫ్యామిలీ పెట్టుబడులపై కేటీఆర్ ఆరోపణలు

02

- అనుముల బ్రదర్స్ ₹200 కోట్ల లాభార్జితం
- ఎలాంటి అనుభవం లేకున్నా రక్షణ రంగ సంస్థ ఏర్పాటు
- టెసెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపన
- ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే పరిమితం
- మేం టీ హబ్ తెస్తే.. రేవంత్ రెడ్డి అనుముల హబ్స్ అనే పథకాన్ని తెచ్చారు
- అనుముల కొండల్ రెడ్డిని శతాబ్దపు గొప్ప ఆవిష్కర్తగా ప్రతిపాదిస్తున్నా
- సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుపై వ్యంగ్యాస్త్రాలు సంధించిన కేటీఆర్



## ఆర్మీ నియామకాల్లో తెలంగాణ యువతకు శిక్షణ

03

### జిల్లా కేంద్రాల్లో ఆర్మీ కోచింగ్ సెంటర్లు

- యువతకు ఆర్మీలో భారీగా ఉద్యోగ అవకాశాలు
- విపత్తుల్లో ఆర్మీ సేవలు మరింత విస్తరణ
- మూసీ ప్రక్షాళనపై ఆర్మీ ప్రశంసలు



## మిల్లర్ల బకాయిలపై సీఎం సీరియస్

02

### బకాయిలు వసూలు చేయాల్సిందే

- ప్రతి ధాన్యం గింజకు బకాయి వసూలు
- మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు



## అమిత్ షా వర్సెస్ రాహుల్ గాంధీ

02

### లోక్ సభలో వాడి వేడి..

- అన్నింటికీ సమాధానం ఇస్తానన్న అమిత్ షా..
- భయం లేదన్న రాహుల్ గాంధీ
- విద్యార్థులపై కాల్పులు ఎవరివి?



## ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం, 13.08.2026
www.mudranews.in | @mudranews



### నిద్రపోయే ముందు మసాలాలు వద్దు



రాత్రిపూట బిర్యానీ, ఫ్రైడ్ ఫుడ్స్, ఎక్కువ మసాలా ఉన్న వంటకాలను తగ్గించండి. ఇవి ఎసిడిటీ, గుండెల్లో మంట, అజీర్తికి కారణమై నిద్రకు ఆటంకం కలిగించవచ్చు.

## కాంగ్రెస్ 'రెబెల్స్'
# రివర్స్ గేర్

(మొదటి పేపజీ తరువాయి)

చుకుంది. అయితే దానం నాగేందర్ తిరిగి బీఆర్ఎస్‌లో చేరబోతున్నారన్న దానిపై కూడా అధికారిక స్పష్టత లేదు. అయినప్పటికీ ఆయన వ్యాఖ్యలు మాత్రం ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తుపై జరుగుతున్న చర్చకు మరింత బలం చేకూర్చాయి.

**మహిపాల్‌రెడ్డి 'రివర్స్ గేర్' ఇప్పటికే కనిపించిందా?**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వ్యవహారం కూడా కాంగ్రెస్‌కు ఇబ్బందికర సంకేతంగా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఆయన.. 2026 మున్సిపల్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాట్లాడటం అప్పట్లో తీవ్ర చర్చకు దారితీసింది.

కాంగ్రెస్‌లో చేరిన కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తిరిగి బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్న ప్రచారం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతోంది. పోచారం శ్రీనివాస రెడ్డి అభివృద్ధి పనులపై అసంతృప్తి వ్యక్తం చేయడం, దానం నాగేందర్ బీఆర్ఎస్ నాయకత్వంపై సానుకూల వ్యాఖ్యలు చేయడం, పటాన్‌చెరులో గూడెం మహిపాల్‌రెడ్డి వర్గం పరిణామాలు ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి.

అదే సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు స్థానిక కాంగ్రెస్ వర్గాలతో సమన్వయం సవాలుగా మారగా, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి అంశాల్లో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్న చర్చ ఉంది.

అయితే వీరంతా బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారనే అధికారిక సమాచారం లేదు. అసంతృప్తి, అభివృద్ధి పనులు, పార్టీ ప్రాధాన్యత, భవిష్యత్ టికెట్ వంటి అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ మాత్రమే కొనసాగుతోంది.

ఒకవేళ కొందరు ఎమ్మెల్యేలు నిజంగానే 'రివర్స్ గేర్' వేస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా ఇబ్బందులు తప్పవు. అదే సమయంలో బీఆర్ఎస్‌కు ఇది కొత్త ఊపునిచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రచారంగానే ఉన్న ఈ చర్చలు ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

# ఎనుముల హబ్స్..

**ముద్ర, హైదరాబాద్ :**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి భూకేటాయింపుల అంశం వేడెక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ భూముల కేటాయింపులు జరిగాయంటూ బీఆర్ఎస్ ఆరోపణలకు దిగింది. అయితే ఈ ఆరోపణలతో కూడిన ఓ వీడియోను బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో షేర్ చేయగా.. ఆ పోస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రీట్వీట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించారు.

టీ–హబ్‌ను నిజమైన స్టార్టప్‌ల అభివృద్ధి కోసం నిర్మించాం. కానీ రేవంత్ రెడ్డి 'ఎనుముల హబ్స్'ను రూపొందిస్తున్నారు. కుటుంబ ఆధారిత, కుటుంబ ప్రయోజనాల కోసం నడిచే వ్యవస్థ అంటూ విమర్శ లు చేశారు.

**జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో.. వందల కోట్ల లాభాలు?"**

కేటీఆర్ తన వ్యాఖ్యల్లో 'టెస్సెరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్' అంశాన్ని ప్రస్తావించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డికి సంబంధించిన కంపెనీకి అత్యంత తక్కువ ధరకు విలువైన ప్రభుత్వ భూమి కేటాయించారంటూ ఆరోపణలు చేశారు. "జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో డిఫెన్స్ కంపెనీ నిర్మించి, రాత్రికి రాత్రే రూ.200 కోట్ల లాభాలు సాధించిన ఆవిష్కర్తగా అనుముల కొండల్ రెడ్డిని గుర్తించాలి" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అలాగే మంత్రి శ్రీధర్ , సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ.. యువతకు ప్రభుత్వ భూములు ఎలా పొందాలో ఈ "మ్యాజిక్ ట్రిక్" నేర్పించాలన్నారు.

## 37 ప్రాజెక్టులకు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు



**ముద్ర, అమరావతి**

పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటక, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించి వివిధ పెట్టుబడి ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 20వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం ప్రారంభమైంది. 37 ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు రూ.2.08 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు బోర్డు ముందుకు వచ్చాయి. వివిధ ప్రతిపాదనలపై 20వ ఎస్ఐపీబీ చర్చిస్తోంది. మంత్రులు కె.అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, కందుల దుర్గేష్, గొట్టిపాటి రవి కుమార్, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ సాయిప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

రాష్ట్రానికి రూ.2.08 లక్షల కోట్ల మేర భారీ పెట్టుబడులు తరలివచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పరిశ్రమలు, విద్యుత్ (పునరుత్పాదక శక్తి), సమాచార సాంకేతికత (ఐటీ) వంటి కీలక రంగాలకు చెందిన ప్రాజెక్టులపై సీఎం విస్తృతంగా సమీక్షించారు. వీటితో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలక మైన పర్యాటక, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోని పెట్టుబడి ప్రతిపాదనలపై కూడా ప్రత్యేకంగా చర్చించారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేసి, క్షేత్రస్థాయిలో పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారు లను సీఎం ఆదేశించారు.



## స్వాతంత్ర్యం.. కానీ
# విభజన గాయం

**ముద్ర డెస్క్:**

దాదాపు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలనకు ముగింపు పలికిన రోజు 1947 ఆగస్టు 15. దేశవ్యాప్తంగా ప్రజలు స్వేచ్ఛా సంబరాలు చేసుకున్నారు. కానీ అదే సమయంలో భారత్, పాకిస్తాన్ మధ్య కొత్త సరిహద్దులపై స్పష్టత లేకపోవడం తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. రాడ్క్లిఫ్ సరిహద్దు కమిషన్ నిర్ణయాలు ఆగస్టు 15కు ముందే ఖరారైనా, అధికారిక ప్రకటన ఆగస్టు 17న వెలువడింది. దీంతో స్వాతంత్ర్యాన్ని జరుపుకుంటున్న సమయంలోనే పలుచోట్ల ప్రజలకు తాము ఏ దేశంలో భాగమవుతామో తెలియని పరిస్థితి నెలకొంది.

**జెండా ఎగిరింది.. సరిహద్దు ఎక్కడ?**

విభజనలో మత జనాభాతో పాటు భౌగోళిక అనుసంధానం, నదులు, రైల్వే మార్గాలు, పరిపాలనా అంశాలు కూడా పరిగణనలోకి వచ్చాయి. దీంతో అనేక ప్రాంతాల భవిష్యత్తుపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ భారత్‌లోనే కొనసాగగా, చిట్టగాంగ్ హిల్ ట్రాక్ట్స్ పాకిస్తాన్ వైపు వెళ్లడం వంటి పరిణామాలు గందరగోళాన్ని మరింత పెంచాయి.

పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ నిర్ణయం కూడా కీలకమైంది. దాని ముఖ్యమైన భాగాలు భారత్‌లోకి రావడం తరువాత జమ్మూ కశ్మీర్‌తో భారత భౌగోళిక అనుసంధానానికి ప్రాధాన్యత సంతరించుకుంది.

**సంస్థానాల విలీనం.. మరో సవాలు**

స్వాతంత్ర్యం వచ్చినా భారతదేశం వెంటనే పూర్తిగా ఏకీకృతం కాలేదు. వందలాది సంస్థానాల భవిష్యత్తు ప్రశ్నగా మారింది. భారత్‌లో చేరాలా? పాకిస్తాన్‌లో చేరాలా? లేక స్వతంత్రంగా ఉండాలా? అన్న సందిగ్ధత నెలకొంది. జునాగఢ్, హైదరాబాద్, జమ్మూ కశ్మీర్ వంటి సంస్థానాల విషయంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. సర్దార్ వల్లభభాయ్ పటేల్, వి.పి. మేనన్ వంటి నాయకుల కృషితో తరువాత సంస్థానాల విలీనం పూర్తయ్యింది. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉండేందుకు ప్రయత్నించగా, జమ్మూ కశ్మీర్ మహారాజా హరి సింగ్ తొలుత భారత్, పాకిస్తాన్‌లో ఏదో ఒకదానిలో వెంటనే చేరకుండా ఉండాలని భావించారు. తరువాతి పరిణామాలు కశ్మీర్‌ను సంక్లిష్ట సమస్యగా మార్చాయి.

**స్వాతంత్ర్యం.. విభజన గాయం**

దేశ విభజనతో లక్షలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. హింస, భయం, వలసలు, కుటుంబ విచ్ఛిన్నాలు ఉపఖండాన్ని కుదిపేశాయి. తరతరాలుగా కలిసి జీవించిన ప్రజలు ఒక్కసారిగా రెండు దేశాలుగా విడిపోయారు. ఒకవైపు స్వేచ్ఛా సంబరాలు సాగుతుండగా, మరోవైపు సరిహద్దుల ఆవల కన్నీళ్లు మిగిలాయి. ఆగస్టు 15 కేవలం జెండా ఎగురవేసే రోజు కాదు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాన్ని, విభజనలో ప్రాణాలు కోల్పోయిన వారిని, ఇళ్లు–ఊళ్లు కోల్పోయిన కుటుంబాలను గుర్తుచేసుకునే రోజు కూడా. 1947 మనకు చెప్పే పాఠం స్పష్టమైనది. దేశం అంటే కేవలం మ్యాప్‌పై గీసిన గీతలు కాదు.. ప్రజలు, వారి జ్ఞాపకాలు, బంధాలు, సంస్కృతి, నేలతో ఉన్న అనుబంధం. ఒక సరిహద్దు గీతను గీయడానికి కొద్దిరోజులు పట్టొచ్చు.. కానీ ఆ గీత మిగిల్చిన గాయాలు తరతరాల పాటు ఉంటాయి. ఒకవైపు స్వేచ్ఛా భారతం పుట్టిన రోజు.. మరోవైపు చీలిన ఉపఖండం కన్నీరు పెట్టుకున్న రోజు. అదే 1947 ఆగస్టు 15.

## మిల్లర్ల బకాయిలపై
# సీఎం సీరియస్

**ముద్ర, హైదరాబాద్:**

మిల్లర్లు బకాయిపడిన ధాన్యం విలువకు సంబంధించిన మొత్తాన్ని పూర్తిగా వసూలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌరసరఫరాల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం సమీక్ష నిర్వహించారు. వ్యాపార దృక్పథంతో మిల్లులు నిర్వహించే వారితో ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తుందని, ఉద్దేశపూర్వకంగా బకాయిలు ఎగవేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయల బకాయిలకు అవకాశం కల్పించిందని, ఇప్పుడు ఆ తప్పిదాన్ని ప్రస్తుత ప్రభుత్వానికి ఆపాదించే ప్రయత్నం చేస్తోందని సీఎం మండిపడ్డారు. ఇప్పటికే బకాయిల వసూళ్లలో కొంత పురోగతి సాధించామని అధికారులు వివరించగా, ప్రతి ధాన్యం గింజకు సంబంధించిన బకాయినీ వసూలు చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. విధివిధానాల రూపకల్పన అనంతరం నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించాలని సీఎం సూచించారు. ఉపసంఘం పరిశీలన తర్వాత ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మొండి బకాయిదారులుగా మారిన మిల్లర్లకు ఇకపై ధాన్యం కేటాయించకుండా, ఆ ధాన్యాన్ని మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించి మిల్లింగ్ బాధ్యతలను అప్పగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

**ధాన్యం నిల్వకు ముందస్తు ప్రణాళిక**

ప్రతి సీజన్‌లో ధాన్యం నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ముందుగానే కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం భారీగా వచ్చే నల్గొండ, సూర్యాపేట, నిజామాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి జిల్లాల్లో సైలో బ్యాగ్‌ల ఏర్పాటును పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సైలో బ్యాగ్‌ల నిర్మాణానికి ప్రతి నియోజకవర్గంలో 50 నుంచి 100 ఎకరాల భూమిని కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సీఎం తెలిపారు. నిర్మాణాలపై రెవెన్యూ, పౌరసరఫరాలు, మహిళా సంక్షేమ శాఖల మంత్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ప్రైవేట్ గోదాములను ముందుగానే గుర్తించాలి**

ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా సీఎం దృష్టి సారించారు. వీబీజీ రామ్‌జీ ప్రాంతంలో ప్లాట్‌ఫాంల నిర్మాణానికి అవకాశం ఉన్నందున విశాలమైన ప్లాట్‌ఫాంలు ఏర్పాటు చేసి, జర్మన్ టెంట్ల ద్వారా ధాన్యం నిల్వ చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. మండల, గ్రామ స్థాయిలో ఉన్న ప్రైవేట్ గోదాములతో పాటు కల్యాణ మండపాలు, పాత థియేటర్లు, ఇతర షెడ్లను ముందుగానే గుర్తించి అవసరమైతే లీజుకు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సౌత్ ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి దేవేందర్ రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.




## అమిత్ షా వర్సెస్
# రాహుల్ గాంధీ

**ముద్ర, ఢిల్లీ :**

పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం స్పందించారు. పార్లమెంటుకు వస్తాను. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇస్తాను అని అన్నారు. ప్రతిపక్షాల చర్చ కోసం 24 గంటల సమయం కేటాయిస్తాని తెలిపారు. నీట్ విద్యార్థుల నిరసన అణచివేత, రామ మందిర విరాళాల దుర్వినియోగంపై చర్చించేందుకు అధికారికంగా లేఖ రాయాలని అమిత్ షా సూచించారు. దీనిపై సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.

**అమిత్ షా రాజీనామా చేయాలి**

అమిత్ షా ప్రతిపాదనపై రాహుల్ గాంధీ (Rahul Gandhi) స్పందిస్తూ ఆయనతో చర్చించడానికి మాకేం భయం లేదని అన్నారు. ఆయన చెప్పే ఉపన్యాసాలు వినడానికి ప్రతిపక్షానికి ఆసక్తి లేదని, విద్యార్థుల నిరసన అణచివేతపై సమాధానం చెప్పాలని తెలి పారు. విద్యార్థులపై కాల్పులు ఎవరు జరిపారు. మేకులు ఉన్న లాఠీలతో ఎవరు కొట్టించారు అని రాహుల్ ప్రశ్నించారు. ఈ సంఘటనపై కేంద్ర హోం మంత్రి ఆదేశాలు ఉంటే వెంటనే అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై సమాధానాలు చెప్పేందుకు 20 రోజులుగా అమిత్ షా కనిపించకుండా పోయారని, సమాధానం చెప్పే ధైర్యం లేక సభకు రావడం లేదని అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జితో పాటు రామ మందిర విరాళాల దుర్వినియోగంపై కూడా ప్రశ్నిస్తామని ఏ విషయంలోనూ వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# యువత షార్ట్‌కట్స్ వెంట పడొద్దు

### ప్రధాని నరేంద్ర మోదీ

**ముద్ర, ఢిల్లీ:**

దేశ యువత షార్ట్‌కట్స్ వెంట పడకుండా కష్టపడి సాధించిన అనుభవాల నుంచి నేర్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ప్రస్తుత కాలం "రీల్స్ యుగం"గా మారిందని, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు యువతను వివిధ దిశల్లోకి ప్రభావితం చేయగలరని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రచించిన "Triumph of the Indian Republic: My Life, My Struggles" ఆత్మకథను మోదీ ఆవిష్కరించారు. కోవింద్ బాల్యం నుంచి రాజ్యసభ సభ్యుడు, బీహార్ గవర్నర్, భారత 14వ రాష్ట్రపతిగా ఎదిగిన ప్రయాణంతో పాటు రాష్ట్రపతి భవన్‌లో తన ఐదేళ్ల అనుభవాలను ఈ పుస్తకంలో వివరించారు.

**షార్ట్‌కట్ ఇబ్బందుల్లో పడేస్తుంది**

జీవితంలో ఎక్కడైనా షార్ట్‌కట్ కోసం వెతికే పరిస్థితి వచ్చినప్పుడు మంచి ఆత్మకథ చదవాలని యువతకు మోదీ సూచించారు. రామ్‌నాథ్ కోవింద్ జీవితంలోని పేదరికం, పరిమిత వనరులు, కష్టాలు ఆయనను బలహీనపరచలేదని, విద్య, కష్టపడి పనిచేయడం, నిజాయితీ, సేవాభావంతో అత్యున్నత రాజ్యాంగ పదవికి చేరుకున్నారని పేర్కొన్నారు. కోవింద్ చిన్నతనంలో తల్లి అగ్నిప్రమాదంలో మరణించిన ఘటనను మోదీ గుర్తుచేశారు. ఆ సమయంలో పొరుగింటి మహిళ కుటుంబానికి అండగా నిలవడం ఆయనలో సామాజిక ఐక్యత, సామరస్యంపై అవగాహన పెంచిందన్నారు.

**కోవింద్ వంటి యువత అవసరం**

మహాత్మా గాంధీ, బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే వంటి మహనీయులు పేదలు, అణగారిన వర్గాల వారు కూడా దేశంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని కలలు కన్నారని మోదీ అన్నారు. కోవింద్ తన కృషి, సామర్థ్యంతో ఆ ప్రజాస్వామ్య ఆకాంక్షకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. దేశానికి భవిష్యత్తులో ఇలాంటి అంకితభావం కలిగిన లక్షలాది యువత అవసరమన్నారు. రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన తర్వాత కూడా కోవింద్ ప్రజా జీవితానికి సంబంధించిన అంశాలపై పనిచేస్తున్నారని మోదీ ప్రశంసించారు. ముఖ్యంగా "ఒకే దేశం, ఒకే ఎన్నిక" అంశంపై ఆయన చేస్తున్న కృషిని ప్రస్తావించారు. కోవింద్ ఆత్మకథ కేవలం ఆయన వ్యక్తిగత జీవిత కథ కాదని, భారత గణతంత్రం, ప్రజాస్వామ్య ప్రయాణంలోని ముఖ్య ఘట్టాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన పుస్తకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# పార్టీల 'యువ మంత్రం'

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి బరిలోకి దిగేందుకు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కాంగ్రెస్‌కు పనితీరు పరీక్ష పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అధికార కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి. ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, గ్రూప్స్ నోటిఫికేషన్లు, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై విద్యావంతుల్లో ఉన్న అభిప్రాయం ఈ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశముంది. దీంతో యువతలో మంచి పట్టు ఉన్న నేతలను బరిలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తోంది.



**బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాలు**

కోల్పోయిన కేడర్‌ను తిరిగి సమీకరించడంతో పాటు గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆకర్షించేందుకు బీఆర్ఎస్ యువ నేతలకు ప్రాధాన్యం ఇస్తోంది. మరోవైపు బీజేపీ తన అర్బన్ ఓటు బ్యాంకుతో పాటు విద్యావంతులు, యువత మద్దతును కూడగట్టేందుకు గ్రౌండ్ వర్క్ ముమ్మరం చేస్తోంది.

**ఓటర్ రిజిస్ట్రేషన్‌తో అసలు పోరు**

ఎన్నికల సంఘం పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభించిన తర్వాత రాజకీయ వేడి మరింత పెరగనుంది. ఐటీ ఉద్యోగులు, నిరుద్యోగులు, యువ గ్రాడ్యుయేట్లతో నేరుగా కనెక్ట్ అవుతున్న యువ నాయకులు ఇప్పటికే తమ ప్రచారానికి పునాది వేస్తున్నారు.

ఈ ఎన్నికల్లో మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్ల సమీకరణం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కీలకంగా మారనున్నాయి. ఉద్యోగ నోటిఫికేషన్ల అమలులో జాప్యం అధికార పార్టీ అభ్యర్థులకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రతిపక్షాలు కేవలం ప్రభుత్వ వ్యతిరేక ప్రచారానికే పరిమితం కాకుండా స్పష్టమైన ప్రత్యామ్నాయ అజెండాను ముందుకు తెస్తేనే గ్రాడ్యుయేట్ ఓటర్లను ఆకట్టుకోగలవు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో 'యువ మంత్రం'కు పరీక్షగా మారనున్నాయి. యువ నేతల దూకుడు.. గ్రాడ్యుయేట్ ఓటర్ల తీర్పు.. ఏ పార్టీకి రాజకీయంగా ఊపునిస్తుందో చూడాలి.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
గురువారం 13.08.2026
www.mudranews.in | @mudranews



### నిద్రపోయే ముందు స్వీట్లు, చాక్లెట్లు తగ్గించండి

పడుకునే ముందు కేకులు, స్వీట్లు, చాక్లెట్లు వంటి అధిక చక్కెర పదార్థాలను తీసుకోవడం మంచిది కాదు. రక్తంలో గ్లూకోజ్ స్థాయిల్లో మార్పులు నిద్ర నాణ్యతను ప్రభావితం చేయవచ్చు.



# ఆర్మీ నియామకాల్లో తెలంగాణ యువతకు ప్రత్యేక శిక్షణ

**జిల్లా కేంద్రాల్లో ఆర్మీ కోచింగ్ సెంటర్లు**
**యువతకు ఆర్మీలో భారీగా ఉద్యోగ అవకాశాలు**
**విపత్తుల్లో ఆర్మీ సేవలు మరింత విస్తరణ**
**మూసీ ప్రక్షాళనపై ఆర్మీ ప్రశంసలు**

**ముద్ర హైదరాబాద్** : తెలంగాణ యువతకు భారత ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు మరింత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఆర్మీ కలిసి పనిచేయనున్నాయి. ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్–ఇన్–చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ పలువురు ఆర్మీ ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ జీఓసీ మేజర్ జనరల్ ఎన్. శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ యువతకు ఆర్మీ నియామకాల్లో పెద్దఎత్తున అవకాశాలు కల్పించేలా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం కోరారు. ఆసక్తి ఉన్న, అనువైన జిల్లా కేంద్రాలను ఎంపిక చేసి.. దేశవ్యాప్తంగా జరిగే వివిధ ఆర్మీ



రిక్రూట్‌మెంట్లకు ముందుగానే యువతను సిద్ధం చేసేలా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే జిల్లా కేంద్రాల్లో అవసరమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదే సమయంలో విపత్తుల సమయంలో ఆర్మీ అందిస్తున్న సేవలను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. తెలంగాణలో వరదలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ మరింత చురుగ్గా పాల్గొనాలని కోరారు. రాష్ట్రంలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా స్పందించేలా స్థానిక ఆర్మీ అధికారులకు ఆదేశాలు ఇస్తామని లెఫ్టినెంట్ జనరల్ హామీ ఇచ్చారు.

హైదరాబాద్ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు చారిత్రక హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తీసుకురావాలన్న లక్ష్యంతో చేపడుతున్న మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని లెఫ్టినెంట్ జనరల్ ప్రశంసించారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తులో మరింత సురక్షితంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు మూసీ నది ప్రక్షాళన అవసరమని ఆయన పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స విజయవంతం

**ముద్ర, హైదరాబాద్ :** ప్రముఖ నటుడు ఎన్టీఆర్ భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తైనట్లు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రి వర్గాలు హెల్త్ బులెటిన్‌లో తెలిపాయి. ప్రత్యేక వైద్యనిపుణుల బృందం ఆయనకు ఆర్థోస్కో పిక్ సర్జరీని నిర్వహించినట్లు వెల్లడించాయి. ఎన్టీఆర్ ఆరోగ్యంగా ఉన్నారని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు పేర్కొన్నాయి. రెండు, మూడు నెలల్లో ఆయన పూర్తిగా కోలుకుంటారని వైద్యబృందం తెలిపింది. ఇటీవల జిమ్‌లో కసరత్తులు చేస్తుండగా, ఎన్టీఆర్ భుజానికి గాయమైంది. ప్రస్తుతం ఆయన ప్రశాంత్‌నీల్ తెరకెక్కిస్తున్న 'డ్రాగన్'లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

తాను త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. 'మీ అందరి ప్రేమ, ప్రార్థనలకు కృతజ్ఞతలు. శస్త్రచికిత్స విజయవంతమైంది. నేను క్షేమంగా ఉన్నా. కిమ్స్‌లోని అద్భుతమైన వైద్య బృందానికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. స్నేహితులు, కుటుంబ సభ్యులు, అభిమానుల మద్దతే నాకు ప్రతిరోజూ శక్తిని ఇస్తోంది. త్వరలో కలుద్దాం'' అని పేర్కొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ విధానాలపై బిహార్ ఆసక్తి

ముద్ర, హైదరాబాద్ : తెలంగాణ వ్యవసాయ విధానాలు, సాంకేతికత, పంటల వైవిధ్యీకరణపై బిహార్ ప్రభుత్వం ఆసక్తి చూపింది. బిహార్ వ్యవసాయశాఖ మంత్రి విజయ్ కుమార్ సిన్హా బుధవారం సచివాలయంలో తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల మధ్య వ్యవసాయరంగంలో పరస్పర సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, రైతుల సంక్షేమ పథకాలపై చర్చించారు.



తెలంగాణలో అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి కార్యక్రమాలతో పాటు క్రాప్ బుకింగ్, శాటిలైట్ ఆధారిత పంటల పర్యవేక్షణ, అగ్రిస్టాక్, ఏఐ ఆధారిత కృషివాస్ వంటి సాంకేతిక కార్యక్రమాలను మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు.

ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగుపై బిహార్ మంత్రి ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఆయిల్‌పామ్ తోటలు, నర్సరీలు, ప్రాసెసింగ్ యూనిట్లను పరిశీలించేందుకు త్వరలో అధికారుల, రైతుల ప్రతినిధి బృందాన్ని తెలంగాణకు పంపిస్తామని తెలిపారు. బిహార్‌లో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని తుమ్మల హామీ ఇచ్చారు.

అదే సమయంలో బిహార్‌లో ప్రత్యేకంగా సాగయ్యే మకానా పంటపై తెలంగాణ మంత్రి ఆసక్తి చూపారు. మకానా ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ విధానాలను అధ్యయనం చేసేందుకు తెలంగాణ నుంచి ప్రతినిధుల బృందాన్ని బిహార్‌కు పంపించాలని నిర్ణయించారు. దీంతో ఆయిల్‌పామ్‌పై బిహార్ ఆసక్తి.. మకానాపై తెలంగాణ ఆసక్తిగా రెండు రాష్ట్రాల వ్యవసాయ సహకారం ముందుకు సాగనుంది.

ఇక హైదరాబాద్‌లో జరిగిన అర్బన్ ఫార్మింగ్ & కిచెన్ గార్డెనింగ్ ఎక్స్‌పో–2026లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. నగర ప్రజలు బాల్కనీలు, టెర్రస్‌లు, చిన్న ప్రదేశాల్లోనే కూరగాయలు, ఆకుకూరలు, మూలికలను పెంచుకోవాలని సూచించారు. "తాజాగా పండిద్దాం.. ఆరోగ్యంగా తిందాం.. పచ్చగా జీవిద్దాం" అనే సందేశం ప్రతి కుటుంబ జీవన విధానంగా మారాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రైతు నేస్తం చైర్మన్ వై. వెంకటేశ్వరరావు, ఎఫ్‌టీసీసీఐ ప్రెసిడెంట్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

**- ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకానికి ప్రభుత్వం శ్రీకారం**
**- రేపు ఆగస్టు 13 గురువారం సచివాలయంలో బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**ముద్ర, హైదరాబాద్:** బీసీ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టనుంది. పేద, నిరుద్యోగ బీసీ మహిళలకు 100 శాతం ప్రభుత్వ సబ్సిడీతో కుట్టు మిషన్లు అందించనున్నారు.రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1,19,000 ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనున్నారు. లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదు.ఆగస్టు 13న మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పథకం విధివిధానాలు, బడ్జెట్, లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ తదితర వివరాలను మంత్రి వెల్లడించనున్నారు.ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించి, మహిళలను ఆదాయాన్ని ఆర్జించే వారిగా, భవిష్యత్ మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.



# ఆహ్లాదంగా మోదీ-ఖర్గే నవ్వులు పూయించారు

**ముద్ర ఢిల్లీ** : రాజకీయ విభేదాలు పక్కనపెట్టి నేతలు సరదాగా మాట్లాడుకున్న దృశ్యం ఓ వివాహ వేడుకలో కనిపించింది. ప్రధాని నరేంద్ర మోదీ , కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మధ్య జరిగిన చిన్నపాటి సంభాషణ నవ్వులు పూయించింది. దిల్లీలో ఎన్సీపీ(NCP) ఎంపీ సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో ఈ సరదా సన్నివేశం చోటుచేసుకుంది.

రిసెప్షన్‌కు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గే తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి కరచాలనం చేశారు. అనంతరం ప్రియాంకను పలకరించిన మోదీ.. ప్రియాంకా జీ ఎలా ఉన్నారు? అని అడగగా.. బాగున్నాను... మీరెలా ఉన్నారు? అంటూ ఆమె బదులిచ్చారు. నేను అలాగే ఉన్నాను అని మోదీ నవ్వుతూ అన్నారు. వెంటనే అక్కడే ఉన్న ఖర్గే కల్పించుకుని.. "అలా ఏమీ లేదు మీరు కొంచెం మారిపోయారు'' అంటూ సరదాగా చమత్కరించారు. దీంతో మోదీ నవ్వుతూ ఖర్గే భుజంపై తట్టారు. ఇద్దరూ సరదాగా చేతులు కలుపుతూ నవ్వుకున్నారు.



# శాంతిభద్రతలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**ముద్ర, అమరావతి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయం నుంచి పోలీసు ఉన్నతాధికారులతో బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. డీజీపీ నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) వరకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రేంజ్ ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు వర్చువల్‌గా సమావేశం లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,200కు పైగా పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్‌హెచ్‌ఓలు సహా మొత్తం 1,650 మంది అధికారులు ఈ సమీక్షలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి, మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల నియంత్రణపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. సైబర్ నేరాలను అరికట్టడంతో పాటు బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు కఠినంగా అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఫేక్ ప్రచారాలను నియంత్రించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ల పనితీరుపై క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందేలా క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




## యువతకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

**అంతర్జాతీయ యువజన దినోత్సవం..**



**ముద్ర, హైదరాబాద్ :** అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి యువతీ యువకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. యువతకు సరైన విద్య, నైపుణ్యాలు, క్రీడలు, ఉపాధి, నాయకత్వ అవకాశాలు కల్పిస్తే బంగారు భవిష్యత్తును నిర్మించవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ ఉద్యోగాలకు సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో బ్లూకాలర్ ఉద్యోగాలను అందిపుచ్చుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఏటీసీలు, స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు టామ్ కామ్ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని సీఎం సూచించారు. "యువతే మన బలం.. యువతే మన భవిష్యత్తు" అని పేర్కొన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన బండారు దత్తాత్రేయ



**ముద్ర, హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా మాజీ గవర్నర్, బీజేపీ నేత బండారు దత్తాత్రేయ జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయలక్ష్మి తో కలిసి రామ్‌నగర్‌లోని తన నివాసంపై బుధవారం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. జాతీయ జెండా భారతదేశ ఐక్యత, సమగ్రత, గౌరవం, దేశభక్తికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ద్వారా ప్రజల్లో దేశభక్తి భావన మరింత బలపడుతుందని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని దత్తాత్రేయ కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఆ రూ.200 కోట్ల సంగతి చెప్పాలి

**- మంత్రి శ్రీధర్‌బాబు**



**ముద్ర , హైదరాబాద్:** నగరంలో భూ కేటాయింపుల వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. భూ కేటాయింపులపై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు.

## గరిష్ట స్థాయిలో గోదావరి జలాల వినియోగం

*** సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి...**
*** నీటి పారుదల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



**ముద్ర, హైదరాబాద్ :** గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో బుధవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీరు నిల్వ చేయడం లేదని, ఈ విషయంలో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలన్నారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల బ్యారేజీలోనూ అనేక లోపాలు ఉన్నట్లు తేలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో ఎన్డీఎస్ఏతో సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే అధికారులు వాటి పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సీఎం సూచించారు. పలు ప్రాజెక్టుల కింద ఒకట్రెండు గ్రామాలు, కొద్ది పాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించేందుకు కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు, పరిహారం, పునరావాసానికి సంబంధించి వాస్తవ నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సీఎం సూచించారు. అధికారులు ఆ పనులను పూర్తి చేస్తే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గూడెందొడ్డి పంప్డ్‌స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్ నియమించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
గురువారం 13.08.2026



మీ 'ముద్ర' వేయండి

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## చరకసంహితలోని
# 21 సూత్రాలు

కొన్ని వందల సంవత్సరాల క్రితం రాసిన చరక సంహితలో నేటి జీవితానికీ వర్తించే అద్భుతమైన ఆరోగ్య నియమాలు ఉన్నాయి. వాటి లో కొన్ని..

01. ఆకలి వచ్చినప్పుడే భోజనం చేయాలి.
02. జీర్ణం కాకముందే మళ్లీ తినకూడదు.
03. ప్రతి ఒక్కరికీ ఒకే ఆహారం సరిపోదు.
04. ఋతువుకు అనుగుణంగా ఆహారం, జీవన విధానం మార్చుకోవాలి.
05. సగం కడుపు ఆహారం, పావు నీరు, పావు ఖాళీగా ఉంచడం జీర్ణక్రియకు అనుకూలం.
06. కోపం, భయం, దుఃఖంలో భోజనం చేయకూడదు.
07. భోజనం ప్రశాంతంగా, ఏకాగ్రతతో చేయాలి.
08. అధికంగా తినడం కూడా వ్యాధులకు కారణం.
09. నిద్ర, ఆహారం, బ్రహ్మచర్యం—ఆరోగ్యానికి మూడు ప్రధాన స్తంభాలు.
10. ఉదయం బ్రహ్మముహూర్తంలో లేవడం ఆరోగ్యానికి మేలు.
11. ప్రతిరోజూ శరీరానికి నూనెతో అభ్యంగనం చేయడం శ్రేయస్కరం.
12. వ్యాయామం మితంగా చేయాలి; అతిగా చేయకూడదు.
13. సహజ వేగాలను (మూత్రం, మలం, తుమ్ము మొదలైనవి) అణచకూడదు.
14. పరిశుభ్రమైన నీరు, పరిశుభ్రమైన ఆహారం అత్యంత ముఖ్యమైనవి.
15. మనసు ప్రశాంతంగా ఉంటే శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.
16. రోగం వచ్చిన తర్వాత చికిత్స కంటే, రాకుండా నివారించడం గొప్పది.
17. ఔషధం మాత్రమే కాదు, సరైన ఆహారమే మొదటి చికిత్స.
18. ప్రతి వ్యక్తి శరీర ప్రకృతి (వాత–పిత్త–కఫ) భిన్నంగా ఉంటుంది.
19. కాలానికి తగిన శరీర శుద్ధి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చెప్పబడింది.
20. వైద్యుడు, ఔషధం, రోగి, పరిచర్య–ఈ నాలుగు కలిసి చికిత్స విజయవంతమవుతుంది.
21. ఆరోగ్యం అంటే కేవలం రోగం లేకపోవడం కాదు; శరీరం, మనస్సు, ఇంద్రియాలు సమతుల్యంలో ఉండటమే.




# ఎర్రకోటపై నవభారత స్వప్నం

జెన్ జీకి ప్రత్యేక స్థానం




భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మరొక చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఒక నియమబద్ధమైన జాతీయ పండుగ మాత్రమే కాదు.. కోట్ల మంది భారతీయుల ఆశలు, ఆకాంక్షలు, అమరవీరుల త్యాగాలను తలచుకునే అత్యంత పవిత్రమైన సమయం. ఈసారి ఎర్రకోట ప్రాంగణం ఒక సరికొత్త వెలుగుతో ఉద్వేగభరితమైన ఉత్సాహంతో నిండబోతోంది. దేశ భవిష్యత్తును నిర్మించే యువతరం.. మన 'జెన్ జీ' ఈ వేడుకల్లో అగ్రతాంబూలం అందుకోబోతుండటం ప్రతి భారతీయుడి గుండెల్లో ఎంతో గర్వాన్ని, భావోద్వేగాన్ని నింపుతోంది.

### ప్రధాని సరసన నవతరం మేధావులు.. భవిష్యత్తుకు ముందడుగు..

దేశ నిర్మాణం అంటే కేవలం భవనాలు, రోడ్లు నిర్మించడం కాదు.. యువత ఆలోచనలకు ఆశయం తోడు చేసి, వారికి ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వడం. ఈ మౌలిక సూత్రాన్ని నిరూపిస్తూ ఈసారి 19 మంది యువ మేధావులకు ఎర్రకోట ప్రధాన వేదికపై ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అతి సమీపంలో ప్రత్యేక స్థానాలను కేటాయించారు. ఒకప్పుడు కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోయిన యువతను.. ఈ రోజు రాజ్యాంగ పీఠం చెంత ఆసీనులను చేయడం అంటే వారి మేధస్సుకు, కష్టానికి దేశం ఇస్తున్న అరుదైన గౌరవం. "మేమున్నాం.. ఈ దేశ భవిష్యత్తును సరికొత్తగా మలుస్తాం" అని చాటిచెబుతున్న ప్రతి యువకుడి ఆశయాలకు ఇది ఒక తీపి గురుతు.

### నేలను నమ్ముకున్న రైతన్నకు సలాం.. జ్ఞాన్ పథ్‌లో 'వందేమాతరం' నాదం

ఈ వేడుకల్లో మరొక అద్భుతమైన మనసును తాకే ఘట్టం.. దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ప్రత్యేక ఆహ్వానం అందడం. చెమటోడ్చి దేశ కడుపు నింపే రైతును గౌరవించినప్పుడే స్వాతంత్ర్యానికి పరిపూర్ణమైన అర్థం వస్తుంది. యువతతో పాటు రైతన్నల సమక్షం ఈ వేడుకలకు ఒక ఆత్మీయమైన, పవిత్రమైన స్పర్శను అందించనుంది. మరోవైపు ఎర్రకోటకు ప్రధాన మార్గమైన జ్ఞాన్ పథ్ వద్ద సుమారు 2,500 మంది ఎన్సీసీ క్యాడెట్లు, వైస్ కార్ప్స్ వలంటీర్లు కలిసి 'వందేమాతరం' రూపాన్ని ప్రతిబింబించేలా నిర్వహించనున్న ప్రదర్శన ప్రతి ఒక్కరి రక్తాన్ని ఉడికించేలా సిద్ధమవుతోంది. నలుమూలల నుండి వచ్చిన యువతీ యువకులు ఒకే శ్వాసగా మారి 'వందేమాతరం' అని నినదిస్తుంటే ఆ భక్తి శబ్దం ఎర్రకోట గోడలను తాకి భరతమాత మురిసిపోయేలా చేస్తుదనడంలో సందేహం లేదు.

### ప్రజాస్వామ్యపు ఉన్నతి.. గౌరవం-బాధ్యత

ప్రజాస్వామ్యానికి నిజమైన అందం.. అన్ని వర్గాలనూ, విభిన్న భావాలనూ కలుపుకొని ముందుకు సాగడంలోనే ఉంది. గతంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారి సీటు కేటాయింపుపై వచ్చిన విమర్శలను స్వీకరించి, ఈసారి ప్రోటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రుల తర్వాతి వరుసలోనే ఆయనకు స్థానం కేటాయిస్తుండటం శ్రేయస్కరం. పాలక, ప్రతిపక్షాలు వేదికపై ఒకే చోట నిలబడి దేశ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకోవడం ప్రజాస్వామ్య పరిణతికి.. దేశ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. యువతరం కేవలం రేపటి పౌరులు కాదు.. ఈనాటి దేశ పురోగతికి శిల్పులు. వారి ఆవేశం–ఆలోచనలు, రైతన్నల శ్రమ, ప్రజాస్వామ్యపు విలువలు ఒక్కటైతే స్వతంత్ర భారతం ప్రపంచానికే దిక్సూచిగా మారుతుంది.

### విశ్వగురువు దిశగా మన ప్రయాణం

ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవం మనందరికీ ఒక గొప్ప సందేశాన్ని ఇస్తోంది. జెన్ జీ తెగింపు, రైతన్నల ఆత్మాభిమానం, రాజ్యాంగ పరిరక్షణ.. అన్నీ కలగలిసి భరతభూమిని మరింత ఉన్నత శిఖరాలకు నడిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని కళ్లారా చూసి..మన దేశభక్తిని మరోసారి చాటుకుందాం..

## నిద్రను దూరం చేసే
# 5 అలవాట్లు



మనిషి ఆరోగ్యానికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నిద్ర కూడా అంతే ముఖ్యమైనది. రోజంతా శరీరం పనిచేసిన తర్వాత రాత్రి నిద్ర సమయంలో శరీరం విశ్రాంతి తీసుకోవడమే కాకుండా, మెదడు కూడా తనను తాను పునరుద్ధరించుకుంటుంది. తగినంత నిద్ర లేకపోతే మరుసటి రోజు అలసట, చిరాకు, ఏకాగ్రత తగ్గడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు రావచ్చు.

అయితే మనలో చాలామందికి నిద్ర సరిగా పట్టకపోవడానికి పెద్ద కారణం ఏదైనా తీవ్రమైన వ్యాధి కాకుండా, మన రోజువారీ అలవాట్లే కావచ్చు.

### మొబైల్, టీవీ, కంప్యూటర్

పడుకునే ముందు చాలామంది మొబైల్ ఫోన్ చూస్తూ సోషల్ మీడియా, యూట్యూబ్, వాట్సాప్ లేదా వార్తలు చదువుతూ ఉంటారు. కొందరు టీవీ చూస్తూ నిద్రపోవడానికి ప్రయత్నిస్తారు. ఇలా చేయడం వల్ల మెదడు నిద్రకు సిద్ధమయ్యే ప్రక్రియకు ఆటంకం కలగవచ్చు. ముఖ్యంగా స్క్రీన్ వెలుతురు మరియు మనం చూస్తున్న ఆసక్తికరమైన విషయాలు మెదడును చురుకుగా ఉంచుతాయి. అందువల్ల పడుకునే ముందు కనీసం 30–60 నిమిషాలు స్క్రీన్ సమయాన్ని తగ్గించడం మంచిది. ఆ సమయంలో పుస్తకం చదవడం, ప్రశాంతమైన సంగీతం వినడం, ధ్యానం చేయడం లేదా మరుసటి రోజు పనులను సర్దుబాటు చేసుకోవడం వంటి ప్రశాంతమైన పనులు చేయవచ్చు.

### పడుకునే ముందు వ్యాయామం

వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజూ నడక, యోగా, సైక్లింగ్ వంటి వ్యాయామాలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికీ ఉపయోగపడతాయి. అయితే పడుకునే సమయానికి చాలా దగ్గరగా తీవ్రమైన వ్యాయామం చేస్తే కొంతమందిలో శరీర ఉష్ణోగ్రత, గుండె వేగం మరియు అప్రమత్తత పెరగడం వల్ల వెంటనే నిద్ర పట్టడం కష్టమవుతుంది. అందువల్ల తీవ్రమైన వ్యాయామాన్ని సాధ్యమైనంత వరకు ఉదయం లేదా సాయంత్రం ముందుగానే చేయడం మంచిది. పడుకునే ముందు మాత్రం తేలికపాటి స్ట్రెచింగ్, నెమ్మదైన యోగా లేదా శ్వాసాభ్యాసాలు చేయవచ్చు. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ప్రభావం ఉండదు. కొందరికి రాత్రి వ్యాయామం చేసినా నిద్రలో ఇబ్బంది ఉండకపోవచ్చు.

### సరైన పరుపు, దిండు లేకపోవడం

మంచి నిద్రకు పడకగది వాతావరణం కూడా చాలా ముఖ్యం. చాలా గట్టిగా లేదా చాలా మెత్తగా ఉన్న పరుపు, శరీరానికి సరిపోని దిండు వల్ల మెడ, భుజాలు, వెన్ను లేదా నడుముపై ఒత్తిడి కలగవచ్చు. దీంతో రాత్రంతా ఒక వైపు నుంచి మరో వైపుకు తిరగడం, మధ్యలో మేలుకోవడం వంటి సమస్యలు రావచ్చు. అందుకే అందరికీ ఒకే రకమైన mattress సరిపోతుందని చెప్పలేం. మీ శరీరానికి సౌకర్యంగా ఉండే, వెన్నెముకకు తగిన మద్దతు ఇచ్చే పరుపు మరియు దిండు ఎంచుకోవాలి. నడుము లేదా మెడ నొప్పి ఉన్నవారు ప్రత్యేకంగా సరైన mattress, pillow ఎంపికపై వైద్యుడు లేదా ఫిజియోథెరపిస్ట్ సలహా తీసుకోవచ్చు.

### టీ, కాఫీ తీసుకోవడం

టీ, కాఫీలలో ఉండే కెఫీన్ (Caffeine) మెదడును అప్రమత్తంగా ఉంచుతుంది. కొంతమంది సాయంత్రం కాఫీ తాగినా తమకు ఎలాంటి ఇబ్బంది లేదని అనుకుంటారు. కానీ కెఫీన్ ప్రభావం చాలా గంటలు కొనసాగవచ్చు. అందువల్ల రాత్రి నిద్రపోయే సమయానికి దగ్గరగా కాఫీ, బలమైన టీ, ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం నిద్రను ప్రభావితం చేయవచ్చు. ముఖ్యంగా నిద్ర పట్టడంలో ఇప్పటికే ఇబ్బంది ఉన్నవారు సాయంత్రం తర్వాత కెఫీన్ తీసుకోవడం తగ్గించడం మంచిది. రాత్రి సమయంలో నీరు లేదా కెఫీన్ లేని పానీయాలను పరిమితంగా తీసుకోవచ్చు.

### పడకగదిలో వెలుతురు, శబ్దం

మంచి నిద్రకు ప్రశాంతమైన, చీకటిగా లేదా తక్కువ వెలుతురు ఉన్న గది అనుకూలంగా ఉంటుంది. బయట వాహనాల శబ్దం, టీవీ శబ్దం, మొబైల్ నోటిఫికేషన్లు, ఇతరుల సంభాషణలు వంటి శబ్దాలు నిద్రను పదేపదే భంగం చేయవచ్చు. అందువల్ల పడుకునే గదిని వీలైనంత వరకు నిశ్శబ్దంగా, చీకటిగా, చల్లగా మరియు సౌకర్యవంతంగా ఉంచడం మంచిది. మొబైల్ ఫోన్‌ను తల దగ్గర పెట్టుకుని నోటిఫికేషన్లు వస్తూనే ఉండేలా చేయకుండా, అవసరమైతే Do Not Disturb లేదా సైలెంట్ మోడ్ ఉపయోగించవచ్చు.

### మరికొన్ని ముఖ్యమైన అలవాట్లు

ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం
రోజూ ఒకే సమయానికి పడుకోవడం, ఒకే సమయానికి లేవడం వల్ల శరీరంలోని సహజ నిద్ర–మేల్కొనే చక్రం క్రమబద్ధంగా ఉంటుంది. ఉదయం సహజమైన వెలుతురు పొందడం ఉదయం కొంతసేపు సహజమైన సూర్యకాంతి పొందడం శరీరంలోని bio-logical clock ను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది.

### రాత్రి భోజనం

పడుకునే ముందు చాలా భారమైన భోజనం చేయడం కొంతమందిలో అజీర్ణం, గుండెల్లో మంట, అసౌకర్యం కలిగించవచ్చు. రాత్రి భోజనాన్ని తగిన పరిమాణంలో, సాధ్యమైనంత ముందుగా ఆహారం తీసుకోవడం మంచిది.

### పగటి నిద్ర

పగటిపూట ఎక్కువసేపు నిద్రపోతే రాత్రి నిద్ర పట్టకపోవచ్చు. ముఖ్యంగా రాత్రి నిద్ర సమస్య ఉన్నవారు దీర్ఘమైన పగటి నిద్రను తగ్గించడం మంచిది.

ఒత్తిడిని తగ్గించుకోవడం
పడుకునే సమయంలో మరుసటి రోజు పనులు, కుటుంబ సమస్యలు, ఆర్థిక విషయాలు వంటి వాటి గురించి ఎక్కువగా ఆలోచించడం వల్ల మెదడు చురుకుగా ఉండిపోవచ్చు. అలాంటి సమయంలో నెమ్మదిగా లోతైన శ్వాస తీసుకోవడం, ధ్యానం, ప్రార్థన లేదా ప్రశాంతమైన పుస్తకం చదవడం ఉపయోగకరంగా ఉండవచ్చు.

### నిద్ర సమస్యను నిర్లక్ష్యం చేయకండి

కొన్ని రోజులు నిద్ర సరిగా లేకపోవడం సాధారణమే. కానీ వారాల తరబడి నిద్ర పట్టకపోవడం, రాత్రిపూట తరచూ మేలుకోవడం, పగటిపూట తీవ్రమైన నిద్రమత్తు, గట్టిగా గురక పెట్టడం, నిద్రలో ఊపిరి ఆగినట్లు అనిపించడం వంటి సమస్యలు ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. ప్రత్యేకంగా గట్టిగా గురకతో పాటు నిద్రలో శ్వాస ఆగడం, ఉదయం తలనొప్పి, పగటిపూట అధిక నిద్రమత్తు ఉంటే Sleep Apnea వంటి సమస్యలను పరిశీలించాల్సి ఉంటుంది.

### చివరగా...

మంచి నిద్ర కోసం నిద్రమాత్రలే పరిష్కారం కాదు. ముందుగా మన రోజువారీ అలవాట్లను పరిశీలించాలి. రాత్రి స్క్రీన్ సమయాన్ని తగ్గించండి. వ్యాయామాన్ని సరైన సమయంలో చేయండి. సౌకర్యవంతమైన పరుపు, దిండు ఉపయోగించండి. సాయంత్రం తర్వాత కెఫీన్ తగ్గించండి. పడకగదిని నిశ్శబ్దంగా ఉంచండి. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడానికి ప్రయత్నించండి.

ఒత్తిడిని తగ్గించుకోండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. మంచి నిద్ర అనేది విలాసం కాదు – ఆరోగ్యానికి అవసరమైన ప్రాథమిక అంశం. రోజును ఉత్సాహంగా ప్రారంభించాలంటే.. రాత్రి ప్రశాంతంగా ముగించాలి.

# టాటా సన్స్‌కు చంద్రశేఖరన్ గుడ్‌బై

**ముద్ర, ముంబై:**
టాటా సన్స్ ఛైర్మన్ పదవి నుంచి ఎన్. చంద్రశేఖరన్ వైదొలిగారు . ఆగస్టు 18న కంపెనీ వార్షిక సర్వ సభ్యసమావేశం జరగనుంది. దానికిముందే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. 2017లో టాటా సన్స్ ఛైర్మన్‌గా నియమితులైన చంద్రశేఖరన్ రెండోసారి ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2027 ఫిబ్రవరితో ఆయన పదవీకాలం ముగియనుంది. అయితే.. ఆ తర్వాత తన పునర్నియామకం ఉండబోదని.. గడువు పూర్తయ్యే వరకు కొనసాగుతానని ఆయన స్పష్టం చేశారు. "టాటా గ్రూప్‌లో 40 ఏళ్ల వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నాను. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించినందుకు ఎంతో కృతజ్ఞతతో ఉన్నాను. దశాబ్దకాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా, బాధ్యతగా భావించాను" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో పేర్కొన్నారు . 2027 తర్వాత తన పునర్నియామకానికి బోర్డు సభ్యుల్లో ఒకరు మద్దతు ఇవ్వలేదని వెల్లడించారు. ఏకగ్రీవ మద్దతు లేకపోవడంతో తాను ముందుకు సాగాలని అనుకోవడం లేదని చెప్పారు.

"టాటా సన్స్ చాలా పెద్ద సంస్థ. ఎన్నో కీలక ప్రాజెక్టులు కీలక దశలో ఉన్నాయి. 2027 ఫిబ్రవరి తర్వాత గ్రూప్‌ను నడిపించడానికి ఒక నాయకుడు ఉండటం అవసరం. అదే సమయంలో ఉద్యోగులు, పెట్టుబడిదారులు, భాగస్వాములు, ఇతర వాటాదారులకు నాయకత్వంపై స్పష్టత ఇవ్వడం కూడా అంతే ముఖ్యం'' అని పేర్కొన్నారు. గత ఫిబ్రవరిలో జరిగిన బోర్డు సమావేశంలో చంద్రశేఖరన్ పునర్నియామకంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. చంద్రశేఖరన్ పునర్నియామకానికి టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ టాటా కొన్ని షరతులు పెట్టినట్లు సమాచారం. టాటా గ్రూపులో కొన్ని కంపెనీలకు నష్టాలు వస్తున్న అంశాన్ని కూడా సమావేశంలో నోయల్ లేవనెత్తినట్లు తెలిసింది.



అయితే.. ఏ కొత్త వ్యాపారమైనా లాభాల్లోకి రావాలంటే కొంత కాలం వేచిచూడాల్సి ఉంటుందని చంద్రశేఖరన్ పునర్నియామకానికి మద్దతిస్తున్న బోర్డు సభ్యులు నాదు పేర్కొన్నట్లు సమాచారం. 1987లో చంద్రశేఖరన్ టాటా గ్రూప్ లో చేరారు. అక్కడి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ 2009లో టీసీఎస్ సీఈఓగా నియమితులయ్యారు. 2017లో టాటా సన్స్ ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించారు.

# మైనారిటీ ప్రతిభావంతుల విద్యార్థులకు సన్మానం

**ముద్ర, హైదరాబాద్:**
మైనారిటీ ప్రతిభావంతుల విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 13న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగే ఈ కార్యక్రమంలో గ్రూప్–1, గ్రూప్–2, IIT–JEE, EAPCETతో పాటు SSC, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించనున్నారు. విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, ట్రాఫిక్, వైద్యం, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మందికి స్ఫూర్తి కలుగుతుందన్నారు.



## నిద్రపోయే ముందు

గ్యాస్ కలిగించే కూరగాయలను రాత్రి తగ్గించండి బ్రకోలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్ ఆరోగ్యకరమైనవే అయినా కొందరిలో గ్యాస్, కడుపు ఉబ్బరానికి కారణమవుతాయి. పడుకునే ముందు వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగొచ్చు.




# హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**ముద్ర, కూకట్పల్లి:** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బాలాజీనగర్ డివిజన్‌లో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు ఆకుల రాము ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ఆయన జాతీయ జెండాను చేతబూని ర్యాలీలో ముందుకు సాగారు. ఈ సందర్భంగా 'భారతమాతకు జై', 'వందేమాతరం' నినాదాలతో బాలాజీనగర్ వీధులు మార్మోగాయి.అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని, దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందడుగు వేస్తూ భారత్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు హర్షణపల్లి సూర్య ప్రకాశరావు, 'హర్ ఘర్ తిరంగా' కో–కన్వీనర్ తోట రమేష్, ఓబీసీ మోర్చా కన్వీనర్ వినోద్ కుమార్ గౌడ్, డివిజన్ నాయకులు భగవంత్ రెడ్డి, ఎం.ఎస్. రెడ్డి, గోపి, లహరి, సూరిబాబు, ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, బాల నారాయణ, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### సీసీఆర్‌టీ హైదరాబాద్‌లో

**ముద్ర, హైదరాబాద్, ఆగస్టు 12:** కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సీసీఆర్‌టీ) హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సుమారు 750 మంది పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, (సీసీఆర్‌టీ అధికారులు, సిబ్బందితో పాటు 13 రాష్ట్రాలకు చెందిన సీసీఆర్‌టీ శిక్షణ పొందిన 78 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన ఏడు పాఠశాలల విద్యార్థులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. సీసీఆర్‌టీ ప్రాంగణంలోని ఓపెన్ ఎయిర్ యాంఫీథియేటర్‌లో విద్యార్థుల సమీకరణ అనంతరం వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా ఆలపించారు. విద్యార్థుల కోసం తెలుగు–ఇంగ్లిష్ ద్విభాషా ప్రతులను అందించారు.అనంతరం హైటెక్ సిటీ పరిసరాల్లో సుమారు ఒక కిలోమీటర్ మేర తిరంగా ర్యాలీ నిర్వహించారు. త్రివర్ణ పతాకాలను చేతబూనిన విద్యార్థులు దేశభక్తి నినాదాలతో క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొన్నారు. సీసీఆర్‌టీ కన్సల్టెంట్ వై. చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ సౌందర్య కౌశిక్ నేతృత్వంలో ర్యాలీ సాగింది.ర్యాలీ అనంతరం సీసీఆర్‌టీ ప్రాంగణంలో డాక్టర్ లింగ శ్రీనివాస్, బృందం ఆధ్వర్యంలో 'తిరంగా కచేరీ' నిర్వహించారు. తెలంగాణ జానపద కళాకారులు జానపద సంగీతం, స్థానిక సాంస్కృతిక సంప్రదాయాలతో పాటు దేశభక్తి గీతాలను ఆలపించారు. భారత స్వాతంత్ర్యం, వందేమాతరం, దేశభక్తి, తెలంగాణ సాంస్కృతిక వైభవం, 'హర్ ఘర్ తిరంగా' ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. యువతలో దేశభక్తి, సాంస్కృతిక అవగాహన, జాతీయ సమైక్యతతో పాటు ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సీసీఆర్‌టీ తన నిబద్ధతను ఈ కార్యక్రమం ద్వారా మరోసారి చాటింది.

# పనులలో అలసత్వం ప్రదర్శించవద్దు

**పీయేసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**ముద్ర, శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని డీకే ఎనక్లేవ్ కాలనీ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి శ్రీమతి జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీ శ్రీనివాస్ యాదవ్, తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీఎంసి పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం జరిపిన పీయేసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో, అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ తో పాటు నా దృష్టికి తెచ్చారని చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని చైర్మన్ గాంధీ తెలియచేసారు. మియాపూర్ డివిజన్ పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన ,ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజనతో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని PAC చైర్మన్ గాంధీ గారు కోరారు. వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలి పోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని PAC చైర్మన్ గాంధీ గారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్టకట్టలేవు

**ఆర్టీసీలో ఎలక్ట్రిక్ ఆటోల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలి**
**లేదంటే 5 లక్షల మంది ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతర పెట్టరు**
**టీఆర్టీయూ అనుబంధ ఆటో కార్మికుల సంఘం నాయకుల హెచ్చరిక**
**ధర్నా చౌక్ లో డ్రైవర్ల దీక్ష.. మహాధర్నా**



**ముద్ర, హైదరాబాద్:** ఆర్టీసీలో ఎలక్ట్రిక్ ఆటోల ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలిలేదంటే 5 లక్షల మంది ఆటో డ్రైవర్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పాతర పెట్టరు టీఆర్టీయూ అనుబంధ ఆటో కార్మికుల సంఘం నాయకుల హెచ్చరిక ధర్నా చౌక్ లో డ్రైవర్ల దీక్ష.. మహాధర్నా హైదరాబాద్ :ఆటో కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వానికి కూడా బతికి బట్టకట్టిన చరిత్ర లేదని తెలంగాణ రక్షణ సేన కార్మిక విభాగం టీఆర్టీయూ నేతలు అన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ ఆటోలు నడిపించాలన్న నిర్ణయం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేస్తుందన్నారు. వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ) అనుబంధ ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో బుధవారం మహాధర్నా నిర్వహించారు. ఆటో కార్మికులకు అన్యాయం చేసే 263 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20 మంది ఆటో కార్మికులు దీక్ష చేశారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పొట్టకొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లతో పెట్టుకుంటే పుట్టగతులుండవు – రూప్ సింగ్రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడుతోందని టీఆర్ఎస్ సీనియర్ నేత రూప్ సింగ్ మండిపడ్డారు. ఫ్రీ బస్సు పేరుతో ఈ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పొట్టకొట్టిందని విమర్శించారు. అయినప్పటికీ ప్రభుత్వానికి భారం కాకుండా వారి బతుకేదో వారు బతుకుతున్నారన్నారు. అలాంటి ఆటో డ్రైవర్ల జీవితాలపై పిడుగు వేసినట్లు ఆర్టీసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ ఆటోలు నడపాలని నిర్ణయించటం సరికాదన్నారు. ఆటో డ్రైవర్లతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని, రేవంత్ సర్కార్ కు కూడా అదే గతి పడుతుందన్నారు. వెంటనే ఎలక్ట్రిక్ ఆటోల నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆటో డ్రైవర్లు పాతరేస్తారని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు అన్యాయం జరిగితే ఊరుకోం – బోడ జనార్ధన్రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారని, వారికి అన్యాయం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి బోడ జనార్ధన్ హెచ్చరించారు. ఎలక్ట్రిక్ ఆటోలను ఆర్టీసీ ఆధ్వర్యంలో నడపాలని నిర్ణయించటం సరికాదన్నారు. ఆటో డ్రైవర్ల కు మంచి చేయకపోయినా సరే చెడు చేసే కార్యక్రమాలు వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆటోడ్రైవర్లకు అన్యాయం చేసే జీవో 263 ను వెంటనే రద్దు చేయాలని టీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆర్.వి. ఆర్ ప్రసాద్, నరేష్ ప్రజాపతి డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై చేసే ఈ పోరాటంలో ఆటో డ్రైవర్లంతా ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పడాల మనోజ గౌడ్, వీరన్న తో పాటు ఆటో యునియన్ నాయకులు ఎం. ఎ సలీం, నజీరోద్దీన్, మహేందర్ నాయక్, శ్రీధర్, శివ ప్రసాద్, అబ్దుల్ గని, టీఆర్టీయూ నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల సొసైటీ శుభవార్త

**ఆగస్టు 15 నుంచి రూ.15 లక్షల జీవిత బీమా పథకం ప్రారంభం**



**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ తమ సభ్యుల కుటుంబాలకు బలమైన ఆర్థిక భరోసానిచ్చే దిశగా మరొక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సొసైటీ సభ్యులకు రూ. 15 లక్షల జీవిత బీమా (లోన్ ఇన్సూరెన్స్) పథకాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు శ్రీ రేండ్ల రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సచివాలయం, శాసనసభ (అసెంబ్లీ) మరియు లోక్ భవన్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సేవలందిస్తున్న ఈ సొసైటీ, మే 2025లో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోంది.

## కుటుంబ కలహాలు, మనస్తాపంతో మహిళా హాస్టల్ వర్కర్ ఆత్మహత్య



**ముద్ర, కూకట్ పల్లి:** కుటుంబంలో తలెత్తిన వరుస విషాదాలు, తీవ్రమైన మనస్తాపంతో ఓ మహిళా హాస్టల్ వర్కర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.బాధితుల మరియు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... రంగారెడ్డి జిల్లా జన్‌వాడ సమీపంలోని మిర్జాగూడకు చెందిన తిరుపతి సుధ (51) గత మూడేళ్లుగా కాలనీలోని 'శ్రీ సాయి లేడీస్ హాస్టల్'లో హౌస్ కీపింగ్ పనులు చేస్తూ అక్కడే నివాసముంటోంది.పెద్ద కుమారుడు తండ్రిని హత్య చేసి జైలు శిక్ష అనుభవిస్తుండటం, చిన్న కుమారుడు గంజాయికి బానిసై తల్లిని బెదిరిస్తుండటంతో సుధ గత కొంతకాలంగా తీవ్ర మానసిక వేదనను అనుభవిస్తోంది. ఆగస్టు 9న ఆమె చెల్లెలు తిరుపతి రాజేశ్వరి హాస్టల్‌కు వచ్చి ధైర్యం చెప్పి వెళ్లింది. అయితే, ఆగస్టు 12 ఉదయం సుధ తన గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని కనిపించింది. గీజర్ తాళం చెవి కోసం వచ్చిన మరో మహిళా ఉద్యోగి ఈ విషయాన్ని గమనించి యాజమాన్యానికి సమాచారం అందించారు.108 మెడికల్ సిబ్బంది వచ్చి పరిశీలించగా సుధ అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. చెల్లెలు రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేపీహెచ్‌బీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేపీహెచ్‌బీలో వివాహిత అదృశ్యం



**ముద్ర, కూకట్పల్లి :** భర్త వేధింపులు తట్టుకోలేక పుట్టింటికి వచ్చిన ఓ 21 ఏళ్ల వివాహిత ఆసుపత్రికి వెళ్తున్నానని చెప్పి అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా, భట్లపల్లి మండలం, వెలటూరు గ్రామానికి చెందిన సోమల భాను (21)కు మోటు వంశీతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కొద్దికాలంగా భర్త వంశీ శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో తట్టుకోలేక భాను పది రోజుల క్రితం చిన్న బిడ్డను తీసుకుని కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీనివాస్ నగర్, ఆదిత్యనగర్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తూ నివాసముంటున్న తల్లి సోమల ఆదిమ్మ వద్దకు వచ్చేసింది.ఈ క్రమంలో ఈనెల 11వ తేదీ (మంగళవారం) రాత్రి 7:30 గంటల సమయంలో ఆసుపత్రికి వెళ్తున్నానని తల్లితో చెప్పి బయటకు వెళ్లిన భాను ఎంతసేపటికీ తిరిగి రాలేదు. ఆమె ఫోన్ ఇంటి వద్దే వదిలేసి వెళ్లిపోవడంతో ఆందోళన చెందిన తల్లి, చుట్టుపక్కల ప్రాంతాలు మరియు బంధువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో గురువారం బాధితురాలి తల్లి ఆదిమ్మ కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ మహిళకు సంబంధించి ఏమైనా సమాచారం తెలిసిన వారు హెడ్ కానిస్టేబుల్ ఎం. నారాయణ (ఫోన్ నెంబర్: 9959002935) ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## పసారం కుటుంబ విశిష్ఠ పూజా కార్యక్రమం

**పాల్గొన్న ఆర్.బి.ఎల్ సీఈవో బుయ్యనీ శ్రీనివాస్ రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, తాండూర్:** ఆషాఢ అమావాస్య సందర్భంగా పసారం కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆర్బిఎల్ సీఈవో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శాంత్ మహల్ సినిమా థియేటర్ ప్రాంతంలోని చారిత్రక పాముల పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి గారిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ కన్వీనర్ కరణం పురుషోత్తం, తాండూర్ పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజ్, కౌన్సిలర్ బంటువేను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జబేర్ లాల, బంటు మల్లప్ప, నర్సింలు, పార్టీకార్యకర్తలు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పూజలు ప్రారంభం



**ముద్ర ప్రతినిధి, రాజేంద్రనగర్:** రంగం భవిష్యవాణిలో చెప్పినట్టుగా తల్లిదండ్రులకు పూజలు ప్రారంభమయ్యాయి. లంగర్ హౌస్ బుజిలీ మహంకాళి ఆలయంలో చైర్మన్ భోగి బాల్ రాజ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమంలో జోగిని అనురాధ తల్లిదండ్రులను గౌరవిస్తూ, మొదలు వారి దీవెనలు తీసుకొని అమ్మవారి పూజలు చేయడంతో పాటు, ఏ పనులైనా అప్పుడే ప్రారంభించాలని చెప్పారు. దీంతో తల్లిదండ్రులకు పూజా కార్యక్రమాలు బుధవారం ఆలయంలో నిర్వహించారు. అంతకుముందు బోనాల ఉత్సవాల్లో భాగంగా బుజిలీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు, ఆడపడుచులచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 13.08.2026
www.mudranews.in | @mudranews



**నిద్రపోయే ముందు ఆకలిగా ఉంటే తేలికపాటి ఆహారం తీసుకోండి**

రాత్రి ఆకలిగా ఉంటే పూర్తిగా ఆహారం మానేయాల్సిన అవసరం లేదు. తక్కువ పరిమాణంలో పాలు, పెరుగు లేదా సులభంగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాన్ని తీసుకోవచ్చు.



# సర్కారు బడిని కాపాడుకుందాం

**లింగంపల్లి నరేష్ నేతృత్వంలో వీడియో ఆల్బమ్ చిత్రీకరణ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ముద్ర, కోరుట్ల;** సర్కారు బడి కాపాడుకుందాం అనే వీడియో ఆల్బమ్ చిత్రీకరణ గురించి సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు అడ్లూరిలక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశాడు. దర్వాజ ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ లో డైరెక్టర్ లింగంపల్లి నరేష్ తెరకెక్కిస్తున్న సర్కారుబడి ని కాపాడుకుందాం అనే వీడియో సాంగ్ ను వడ్లకొండ గోవర్ధన్ పాడగా సింగర్ లింగంపల్లి నరేష్ సంగీతం అందించారు. సర్కారు బడి వీడియో 1 ఆల్బమ్ చిత్రీకరించుటకు బుధవారం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పోస్టర్ రిలీజ్ చేసి ఆడియో వినిపించారు. విషయాన్ని స్పందించిన మంత్రి అడ్లూరి సంపూర్ణ మద్దతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. కాగా నరేష్ అనేక సంవత్సరాలుగా పేద మధ్యతరగతి కుటుంబాల బాగు కోసం తీవ్రంగా ఆలోచిస్తూ బహుజనులకు రాజ్యాధికారం రావాలని సంకల్పంతో ఈ ప్రాంతంలో కృషి చేస్తున్నాడని పలువురు లింగంపల్లి నరేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, తక్కలపల్లి మాజీ సర్పంచ్ ములిగే శ్రీనివాస్, కథలాపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు కలిగోట రాజయ్య, బాలే నీలకంఠం, శనిగారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ

**సుమారు 800 మందికి అన్నప్రసాదం సంప్రదాయబద్ధంగా గోపూజ ప్లాస్టిక్ రహితంగా సేవా కార్యక్రమం**



**ముద్ర, కోరుట్ల;** సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం రోజు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ సేవ భక్తిశ్రద్ధలతో విజయవంతంగా జరిగింది.అర్చకులు ఫణీంద్ర శర్మ వైదిక నిర్వహణలో ముందుగా సామూహిక గోపూజ, అన్నపూర్ణ మాత పూజ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా సుమారు 800 మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కోరుట్ల పట్టణంలో ప్రతి అమావాస్య నాడు పితృదేవతల ప్రీత్యర్థం, లోకకల్యాణం కోసం అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద వితరణ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో గత 13 నెలలుగా నిరంతరాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మరో విశేషంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరిక్రిష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, అన్నపూర్ణ అమావాస్య అన్న ప్రసాద సేవ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ వనపర్తి చంద్ర మోహన్, కన్వీనర్ గంప శివ కుమార్, ట్రెజరర్ మంచాల రమేష్, సభ్యులు మంచాల రాజలింగం, వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ యతిరాజం నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ నాయకులు యత్నం



**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశాడని భాజపా కార్పొరేటర్ బండారి వేణు ఇంటి ముట్టడికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించారు. అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే గంగుల క్యాంప్ కార్యాలయం నుంచి భాజపా కార్పొరేటర్ ఇంటి వైపు నాయకులు దూసుకెళ్లేందుకు యత్నించారు. వీరిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో క్యాంపు కార్యాలయానికి చేరడంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# న్యాయం చేస్తాం : మంత్రి అడ్లూరి

**ముద్ర , కరీంనగర్ :** వీబీజీ రాంజీలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారికి న్యాయం జరిగేలా చూస్తానని రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం ఆధ్వర్యంలో పలువురు మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. పే స్కేల్ అమలు చేసేలా రానున్న క్యాబినెట్ సమావేశంలో చర్చించి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని సంఘం ప్రతినిధులు మంత్రిని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకంగా పనిచేస్తున్న తమకు పే స్కేల్‌తో పాటు ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు. అన్ని విధాలా న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రమేశ్, సభ్యులు ఉన్నారు.



# చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరించాలంటూ మంత్రికి వినతి

**రైతులకు రవాణ చార్జీలు చెల్లించాలని మంత్రి శ్రీధర్ బాబుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**ముద్ర, కోరుట్ల;** కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి జువ్వాడి కృష్ణారావు ఎస్ ఐ ఆర్ కార్యక్రమాల అమలు తీరును పరిశీలిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లతో నిర్వహించిన పునఃశ్చరణ కార్యక్రమం సందర్భంగా స్థానిక చెరుకు రైతుల విన్నపం మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారని జువ్వాడి కృష్ణారావు రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి ఎన్డీఎస్ఎల్ సభా సంఘం చైర్మన్, దుద్దిల శ్రీధర్ బాబును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బుధవారం రోజు హైదరాబాదులోని గాంధీభవన్ లో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ముత్యంపేట నిజాం చెక్కర ఫ్యాక్టరీ పరిధిలోని చెరుకు పండించిన రైతులు దూర ప్రాంతంలో ఉన్న కామారెడ్డి ఫ్యాక్టరీకి తరలించడానికి రవాణా చార్జీలు భారమయ్యాయని, అదే విధంగా చక్కెర దిగుబడి శాతం తగ్గడంతో రవాణ చార్జీలు టన్నుకు 400 రూపాయలు అదనపు భారం కాగా వాటిని ప్రభుత్వం చెల్లించేలా దృష్టికి తీసుకెళ్లి చూడాలని కోరారు. ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రికి పరిస్థితి విన్నవించి సమస్య పరిష్కారానికి కృషి చేసేలా చూస్తానని మంత్రి తెలిపారని అన్నారు.

## ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించి, బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

**ముద్ర, కోరుట్ల;** కథలాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గిర్దవర్ వరి రవీందర్ విధి నిర్వహణ లో ఉన్న సమయంలో కాంట్రాక్టర్ వెంకట నర్సింగ్ రావు, అతని కొడుకు పృధ్వీ ధర్ రావులు ఒక కాంట్రాక్ట్ పర్మిషన్ విషయంలో ఇసుక రవాణా అవసరం అని మండల తహశీల్దార్ మరియు గిర్ధవర్ కు అనుమతి పత్రం ఇవ్వగా అది మా పరిధిలో లేదనీ తెలుపగా, పై అధికారుల నుండి అనుమతి తీసుకోవాలనీ తెలుపడంతో ఆగ్రహించిన వెంకట నర్సింగరావు, అతని కొడుకు పృధ్వీ ధర్ రావు ఇద్దరు కలిసి గిర్దావర్ ని వ్యక్తిగతంగా దూషించి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా బెదిరించి, దౌర్జన్యం చేస్తూ వెనకకు నెట్టారు. మండల గిర్దావర్ రవీందర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు కథలాపూర్ ఎస్సై రవికిరణ్ తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

**- డీసీసీ పి ఎ సి సమావేశంలో నేతలు**



**ముద్ర ప్రతినిధి, నిర్మల్:** ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన పి ఎ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఎస్ ఐ ఆర్ పై బూత్ స్థాయి ఏజెంట్లకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఏర్పాటు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లాలోని కొందరు అధికారుల తీరుపై ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకురావాలని అన్నారు. పార్టీ పదవుల్లో సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాల నాయకులకు అవకాశం కల్పించాలన్న డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో రాజీవ్, ఇందిర విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.కాంగ్రెస్ పార్టీ కోసం సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావు, ముధోల్ నియోజకవర్గం నాయకులు విఠల్ రెడ్డి, మాజీ మంత్రులు వేణుగోపాల చారి, ఇంద్రకరణ్ రెడ్డి, సభ్యులు శంకర్ చంద్రే, లైబ్రరీ చైర్మెన్ అర్జుమన్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి, ఆనంద్ రావు పటేల్ షిండే, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అంబటి రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ఫండ్స్ పనుల పురోగతి పరిశీలన




**ముద్ర, కోరుట్ల;** కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో విబిజిరామ్ జి కార్యక్రమంలో భాగంగా ఫామ్ ఫండ్స్ పనుల పురోగతిని బుధవారం అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజాగౌడ్, డి ఆర్ డి ఓ రఘువరన్, ఎంపీడీవో రామకృష్ణ లతో కలిసి పరిశీలించారు. అధికారుల ఆదేశానుసారం ఫామ్ ఫండ్స్ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమేష్, సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**



**ముద్ర, కోరుట్ల;** జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాలలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో "నషా ముక్త్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్ కూడా ఒక వ్యసనంగా మారుతుందని, విద్యార్థులు మొబైల్, సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజ సేవలో ముందుండి తల్లిదండ్రులకు, కోరుట్లకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులందరితో సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.

## మృతుడి కుటుంబానికి ₹99,748 ఆర్థిక సాయం అందజేత

*** రేకొండ పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో నామినీకి నగదు పంపిణీ..**



**ముద్ర చిగురుమామిడి:** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి పరిధిలోని రేకొండ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు గోపగోని రమేష్ ఇటీవల మృతి చెందారు.ఆయన మరణంతో కుటుంబానికి రావాల్సిన పొదుపు మొత్తాలను సంఘం ప్రతినిధులు బుధవారం రజిత (నామినీ)కు అందజేశారు.రమేష్‌కు రావాల్సిన నియమిత పొదుపుల బోనస్ 12వేలు,సాధారణ పొదుపులు 7,748రూపాయలు,సామూహిక నిధి క్లెయిమ్ 1, 2ద్వారా 70వేలు,అభయ నిధి కింద 10వేలు మొత్తంగా 99,748 రూపాయల నగదును నామినీకి అందజేసినట్లు సంఘం అధ్యక్షులు చెంచల దిలీప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సైదాపూర్ సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్,సంఘ పాలకవర్గ సభ్యులు కటుకోజుల రవీంద్ర చారి, పిరాల్ల తిరుపతి, పోగుల రవీందర్, పిరిల్ల వేణు, చెంచల భూమేష్,కనకం రఘు, చెంచల వెంకటస్వామి, చెంచల సురేష్,సమితి గణకులు అనగోని వీరన్న, సంఘ గణకులు బేరి హరీష్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో గ్యాస్ సిలిండర్ల పై అధిక వసూళ్లు

**- మౌనం వహిస్తున్న గిరిజన అధికారులు**

**మహదేవపూర్, ముద్ర:** మహాదేవపూర్ ప్రాంతంలోని ఐదు మండలాలైన మహాదేవపూర్, పలిమెల, కాటారం, మహాముత్తారం, మలహర్రావు మండలాల పరిధిలో గిరిజన ప్రజానీకం ఉన్నందున అనేక దశాబ్దాల పదమే గిరిజన సహకార సంఘ సంస్థను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో గ్యాస్ వంట గ్యాస్ పంపిణీ ఏజెన్సీ బాధ్యత కూడా ప్రభుత్వం ఇదే సంస్థకు అప్పగించింది. వినియోగదారులు దోపిడీకి గురికాకుండా పరిరక్షించ డానికి, గిరిజనుల ఆర్థిక స్వావలంబన కోసం, సహకార సంస్థ అనేక కార్యక్రమాలు చేపడుతుంది. గిరిజనుల, ఇతర ప్రజలకు నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించాల్సిన ఈ సంస్థలో క్రమంగా అవినీతి పాతుకుని పోయింది. ఒక సిలిండర్ను ఒక వెయ్యి 13 రూపాయలకు డెలివరీ చేయాల్సిన జీసిసి డెలివరీ బాయ్స్ వాటిని ధర పెంచి అమ్ముతున్నారు. బుకింగ్ రేట్ 1013 రూపాయలు ఉండగా, మద్దులపల్లిలో 1120 రూపాయలకు, పలుగులలో 1150 రూపాయలకు, కాళేశ్వరంలో 1090 రూపాయలకు, అన్నారంలో 1100 రూపాయలకు అమ్ముకుంటున్నారు.జిసిసి అధికారులు నిద్ర నటిస్తున్నారు.






సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 13.08.2026
www.mudranews.in | @mudranews



### నిద్రపోయే ముందు

సిట్రస్ పండ్ల విషయంలో జాగ్రత్త** నారింజ వంటి సిట్రస్ పండ్లు కొందరిలో ఎసిడిటీ, గుండెల్లో మంటను పెంచవచ్చు. ముఖ్యంగా యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు రాత్రిపూట వీటిని తీసుకోకుండా ఉండటం మంచిది.



## స్వామివారికి అష్టదళ పాదపద్మార్చన సేవ



స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందాలకు 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేశారు. అమావాస్యని పురస్కరించుకొని సుదర్శన నారసింహ హవనం గావించారు. సాయంత్రం స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

- ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి

# రూ.6 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాములు

**వెలుగుపల్లి మల్లన్న గుట్టలపై నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సామేల్**



**ముద్ర. తుంగతుర్తి :** తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలోని మల్లన్న గుట్టలపై గిడ్డంగుల సంస్థల ఆధ్వర్యంలో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తుంగతుర్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంస్థలు, రహదారులు, వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని పేర్కొన్నారు.రూ.29 కోట్లతో కోర్టు భవనానికి కృషితుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రూ.29 కోట్ల అంచనా వ్యయంతో కోర్టు భవన నిర్మాణానికి కృషి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కోర్టు భవనం అందుబాటులోకి వస్తే న్యాయపరమైన సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని అన్నారు.ఫైర్‌స్టేషన్.. వంద పడకల ఆసుపత్రినియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి తిమ్మాపురం నుంచి వెంకేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే సామేల్ స్పష్టం చేశారు. త్వరలో 3వేల ఎకరాల సీలింగ్ భూమి పంపిణీనూతనకల్, మద్దిరాల మండలాల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామ దేశముక్ జేన్నారెడ్డి కుటుంబానికి చెందిన సుమారు 3 వేల ఎకరాల సీలింగ్ భూమిని 2వేల మంది రైతులకు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మద్దిరాల మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించడంతోపాటు 15వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,పానుగంటి నరసింహారెడ్డి, మద్దిరాల మండల అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న, నూతనకల్ అధ్యక్షుడు మల్లారెడ్డి,పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, పాల్వాయి నాగరాజు, దీప్లా నాయక్, నల్లు రామచంద్రారెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పనులు వేగవంతం చేయాలి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరిలో కీలకమైన రోడ్డు భద్రత, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో అనేక ముఖ్యమైన రోడ్డు మౌలిక వసతులు, భద్రతా పనులను వేగవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో ఎంపీ పలు కీలక ప్రాజెక్టులపై ప్రాధాన్యతతో కూడిన జోక్యాన్ని కోరుతూ సమగ్ర వినతిపత్రాలను సమర్పించి చర్చించారు. హైదరాబాద్, వరంగల్ మధ్య ఉన్న NH-163 ను ఆరు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయడం ప్రధాన డిమాండ్‌గా, ఈ కీలక కారిడార్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, ట్రాఫిక్ కదలికలను ప్రస్తావించారు. అనంతారం క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్, సర్వీసు రోడ్ల నిర్మాణం, ప్రభుత్వ ఐటీఐ కాలేజ్ - రామకృష్ణపురం విలేజ్ క్రాస్ రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం, కేంద్రీయ విద్యాలయ సమీపంలో సర్వీసు రోడ్ల, స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్ నిర్మాణం చేయాలని కోరారు. 12వ వార్డు, పగిడిపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనుల పూర్తి, బీబీనగర్ ఎయిమ్స్ వద్ద మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనుల ప్రారంభం, సింగన్నగూడెం క్రాస్ రోడ్డు వద్ద సర్వీసు రోడ్లతో పాటు అండర్‌పాస్‌ల ఏర్పాటు చేయాలని కోరారు.నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో NH-565 పై నకిరేకల్ - తాటికల్ రోడ్డు విస్తరణ, చందంపల్లి వద్ద ప్రతిపాదిత లూప్ ఫోర్, పద్మనగర్, ఇనుపాముల వద్ద ఫ్లైఓవర్లు, కోర్లపహాడ్, కేతేపల్లి, చీకటిగూడెం, వట్టిమర్తి, పిట్టంపల్లి వద్ద అండర్‌పాస్‌లతో పాటు డ్రైనేజీ, సర్వీసు రోడ్డు పనులతో సహా అనేక రోడ్డు భద్రత కనెక్టివిటీ అవసరాలను ఎంపీ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## బునాదిగాని కాలువను పూర్తిచేయాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** బునాదిగాని కాలువ (ధర్మారం కాలువ) నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి మోత్కూరు, అడగూడూరు, ఆత్మకూరు(ఎం), బీబీనగర్, భువనగిరి మండలాల రైతులకు సాగునీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. 2005లో శంకుస్థాపన చేసిన 98 కిలోమీటర్ల కాలువలో ఇప్పటి వరకు 25 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు.భూసేకరణ, నిధుల విడుదలలో జాప్యం వల్ల పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ఈ నెల 29 నుంచి 31 వరకు భువనగిరి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర, 31న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా ప్రభుత్వం బునాదిగాని కాలువ నిర్మాణం కోసం తగిన నిధులు కేటాయించాలని, భూసేకరణ వేగవంతం చేయాలని, భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలనే డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29, 30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాదు వరకు పాదయాత్ర, 31వ తేదీన మహా ధర్నా హైదరాబాదులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి లీల, మోటె ఎల్లయ్య, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ తదుపరి దశకు సన్నద్ధం కావాలి

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం, ఆగస్టు 12:** ఎస్ఐఆర్ ప్రక్రియలో తదుపరి దశకు సిదంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా, అక్టోబర్ 19న తుది జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు.జిల్లాలో 10,85,927 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, 1,32,736 అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. 43,131 మంది ఓటర్ల మ్యాపింగ్ జరగలేదని, వారికి నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన ధృవపత్రాలను సమర్పించాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని అర్హులైన ఓటర్లకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు మరో అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కాలంలో క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని, అక్టోబర్ 15 వరకు పరిష్కరిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** పాఠశాలకు వెళ్లిన బాలికను తన మాయ మాటలతో బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవిత కాలం పాటు జైలు శిక్ష, రూ.57 వేలు జరిమానా విధిస్తూ మొదటి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు న్యాయమూర్తి డా. పుల్లభట్ల పోగడ కృష్ణ అర్జున్ తీర్పు వెల్లడించారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. 2023 సెప్టెంబర్ 20 న నిందితుడైన సూర్యాపేట జిల్లా, అంజనపురి కాలనీ చెందిన అల్లి రాకేష్ (22) పాఠశాలకు వెళ్లిన బాలికను మాయమాటలతో బలవంతంగా బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోతతపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి వాదించారు. అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ కుమారస్వామి, ప్రస్తుత ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ తల్లా. రమణ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోంగార్డ్ అయూబ్,చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పనుల్లో వేగం పెంచాలి

**ముద్ర, సూర్యాపేట, ఆగస్టు 12:** హుజూర్‌నగర్ రామస్వామిగుట్ట వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల సముదాయాల్లో మిగిలిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు చిన్నచిన్న లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని సూచించారు.బుధవారం మోడల్ కాలనీని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి బ్లాక్‌లోని ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి లోపాలను గుర్తించారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతుల పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ పనులకు ప్రాధాన్యంఇళ్ల సముదాయం ప్రాంగణంలో మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన పునాది పనులు, డైనింగ్ హాల్ నిర్మాణం కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.1,805 మందితో తాత్కాలిక జాబితాఆర్డీవో ఆధ్వర్యంలోని కమిటీ ప్రాథమికంగా 1,805 మంది అర్హులైన లబ్ధిదారులతో తాత్కాలిక జాబితా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని చెప్పారు. అర్హత లేని వారి పేర్లను తొలగించి, నిజమైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, పీడీ హౌసింగ్ జబ్బార్ అహ్మద్, తహసీల్దార్ కవిత, మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య..

**ఉలిక్కిపడ్డ దేవరకొండ**



**ముద్ర, దేవరకొండ:** కొడమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. పట్టణంలోని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రూప రెడ్డి (51)ని రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. రూపారెడ్డి తలపై బలమైన వస్తువులతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. హైదరాబాద్ లోఉన్న ఆమె భర్త ఫోన్ చేయగా రూప ఎంతకు స్పందించకపోవడంతో ఇంట్లో అద్దెకు ఉంటున్న వాళ్లకు కాల్ చేశారు. వారు వెళ్లి చూడగా రూపరెడ్డి రక్తపు మడుగులో పడి ఉన్నారు. సమాచారం అందుకున్న డిఎస్పి శ్రీనివాస్ రావు, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు డాగ్ స్క్వాడ్ ను రప్పించి ముమ్మరంగా ఆధారాలు సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు అభినవ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహిళ మృతి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలి

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**ముద్ర, దేవరకొండ:** కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నాగార్జున స్కూల్ డైరెక్టర్ రూప రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఆసుపత్రికి చేరుకొని ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కొండమల్లేపల్లి సీఐని ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని సూచించారు. వారివెంట కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్, చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి వేమన్ రెడ్డి, చందంపేట మాజీ ఎంపీపీ ఏడుపుల గోవిందు యాదవ్, మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ కోతి యుగంధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల జగదీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గర్వించదగ్గ రైతు కవి గంగుల శాయిరెడ్డి

**తెలంగాణ రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె.చిన్నారెడ్డి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** తెలంగాణ ప్రాంతం నుంచి రైతు నేపథ్యంగా గొప్ప కవిత్వం రాసిన ఘనత కాపుబిడ్డ కవి గంగుల శాయిరెడ్డి కి దక్కుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జె.చిన్నారెడ్డి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో భువనగిరి మండలం రామకృష్ణాపురంలోని అమేయ కృషి వికాస కేంద్రం లో జరిగిన కాపుబిడ్డ సాహిత్య సమాలోచన వ్యాస సంపుటి ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంతాన్ని సాహిత్యకంగా సురవరం ప్రతాపరెడ్డి లాంటి వాళ్ళు ఎంతో కృషి చేసి గొప్ప గుర్తింపును తెచ్చారని అన్నారు. గంగుల శాయిరెడ్డి కవి ఆంధ్ర మహాసభలు నడుస్తున్న కాలంలో రాసుకున్న కవిత్వం కాపుబిడ్డ గా తీసుకు వచ్చారన్నారు. మరుగున పడుతున్న ఇలాంటి సాహిత్యాన్ని సాహిత్య సదస్సులు నిర్వహించి ఇలా ఓ పుస్తకంగా తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇందుకు ఆచార్య గంటా జలంధర్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమేయ కృషి వికాస కేంద్రం నిర్వాహకులు జిట్టా బాలరెడ్డి, జ్యోతి దంపతులు, భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజులవెంకటేశ్వర్లు, నాయకులు ప్రమోద్ కుమార్, రమేష్, నాగభూషణం, వివేరా వెంకటరెడ్డి, తేజ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య, రామకృష్ణాపురం సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, సిద్ధగౌని సుదర్శన్, భరత్ కుమార్, సంజీవ్ కుమార్ రెడ్డి, అజయ్ యాదవ్, శివాజీ, అమృత రెడ్డి, మంత్రి మల్లేష్, గంగుల శ్రీనివాస్ రెడ్డి, శాయిరెడ్డి అల్లుడు కొండల్ రెడ్డి, కుటుంబ సభ్యులు సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు సెమినార్

**ముద్ర ప్రతినిధి, ఖమ్మం :** సిపిఎం అనుబంధ రైతు సంఘ నాయకులు నర్వనేని సత్యనారాయణ 5 వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు వైరా మండలం ముసలిమడుగులో సెమినార్ నిర్వహిస్తున్నట్టు సిపిఎం వైరా మండల కమిటీ తెలిపింది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
గురువారం 13.08.2026
www.mudranews.in | @mudranews



**నిద్రపోయే ముందు**

కాఫీ, టీకి దూరంగా ఉండండి** రాత్రి పడుకునే ముందు కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న పానీయాలు తీసుకోవద్దు. ఇవి మెదడును ఉత్తేజపరిచి నిద్ర ఆలస్యమయ్యేలా చేయవచ్చు.



# నేరాల దర్యాప్తులో వేగం పెంచాలి

**లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టిఎస్పీ.డి.వి శ్రీనివాస రావు**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టడంతో పాటు కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో దర్యాప్తులో ఉన్న పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షించారు. ప్రతి కేసును నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో శాస్త్రీయ ఆధారాలను సేకరించి, నిందితులకు శిక్షపడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని, నేరాల నియంత్రణకు బ్లాకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలను జియోట్యాగింగ్ చేయాలని తెలిపారు. రోడ్డు భద్రతలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, ఓవర్‌లోడ్ వాహనాలపై కూడా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. సీసీటియన్ఎస్, ఈ–సాక్ష్య, అప్లికేషన్లలో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డిఎస్పిలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, సీఐలు మహేష్, రేణుక, వెంకట రాజాగౌడ్, సైదా, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, రంగా కృష్ణ, ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరులో భారీగా గంజాయి పట్టివేత

**నాలుగు సూట్ కేసుల్లో 36 ప్యాకెట్ల గంజాయి లభ్యం**
**ముగ్గురు ఒడిశా వ్యక్తులు రిమాండ్ కు తరలింపు**
**జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, తాండూర్ :** గంజాయి అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు ఉక్కుపాదం మోపారు.తాండూరు రైల్వే స్టేషన్ సమీపంలోని ద్విచక్ర వాహనాల పార్కింగ్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో 52.8 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. నాలుగు ట్రాలీ బ్యాగుల్లో తరలిస్తున్న ఒడిశా ముఠాను అరెస్టు చేశారు. ఈ గంజాయి విలువ సుమారు రూ.13.20 లక్షలు ఉంటుందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.బుధవారం తాండూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మీడియాతో కేసు వివరాలు వెల్లడించారు. తాండూరు మీదుగా గంజాయి తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో STF హైదరాబాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి, DTF వికారాబాద్, స్థానిక ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో మంగళవారం రాత్రి తాండూరు రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్ సమీపంలోని ద్విచక్ర వాహనాల పార్కింగ్ వద్ద నాలుగు ట్రాలీ బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు.ఒడిశా రాష్ట్రంకు చెందిన మధు ప్రధాన్, శివా నాయక్, నీలు మండల్‌గా గుర్తించారు. ట్రాలీ బ్యాగుల్లో 52.8కిలోల ప్యాకెట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ. 13 లక్షలు ఉండవచ్చని తెలిపారు. అయితే గంజాయిని రవాణా చేసేందుకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున కూలీగా తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు తెలిపారు.నిందితుల నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు చెప్పారు.గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. తాండూర్ పట్టణంలో ఏ వ్యాపారస్తునితో వీరికి సంబంధం ఉంది అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ టి ఎఫ్ ఎస్ ఐ లు వెంకటేష్, మంజుల, డి టి ఎఫ్ సిఐ శ్రీనివాస్, తాండూర్ ఎక్సైజ్ సీఐ, ఎస్సైలు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలి



**ఈబీసీడబ్ల్యూఏ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి**

**ముద్ర, హైదరాబాద్:** తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్, సబ్–ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ఉద్యోగాల నియామకాలకు వయోపరిమితిని పెంచాలని ఎకనామికల్లీ బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న వయోపరిమితిని కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలకు, ఎస్సై పోస్టులకు 39 సంవత్సరాలకు పెంచాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న పోలీస్ పోస్టులను సమగ్రంగా గుర్తించి, వాటిని భర్తీ చేసేందుకు నియామకాలు చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. గతంలో ప్రభుత్వం జీవో నం.87 ద్వారా పోలీస్ ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచినప్పటికీ, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మరింత అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని అసోసియేషన్ పేర్కొంది. పలువురు అభ్యర్థులు వయోపరిమితి కారణంగా ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపింది.ఖాళీ పోస్టులను భర్తీ చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, పోలీస్ శాఖలో సిబ్బంది కొరత కూడా కొంతవరకు తీరుతుందని ఈబీసీడబ్ల్యూఏ పేర్కొంది. ఈ మేరకు పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేసింది.

## అమ్మ దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్**



**ముద్ర ప్రతినిధి, తాండూర్:**కట్ట మైసమ్మ కృపతో తాండూర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్ తెలిపారు. బుధవారం అమావాస్య సందర్భంగా తాండూర్ ఆదర్శనగర్ (పాత కుంట) కట్ట మైసమ్మ ఆలయంలో ఆలంపల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలునిర్వహించారుఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ... అమ్మవారి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు వృద్ధి చెందాలని, కట్ట మైసమ్మ తల్లికి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన 'లిటిల్ స్మైల్స్'

**ముద్ర, హైదరాబాద్ :** యువత ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న సపోర్ట్ వింగ్స్ అహ్మదాబాద్‌లో 'లిటిల్ స్మైల్స్' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆగస్టు 9న జరిగిన ఈ కార్యక్రమంలో యువ వాలంటీర్లు పాల్గొని చిన్నారులతో ఆటలు, వినోద కార్యక్రమాలు, ఆనందకరమైన పరస్పర చర్యల ద్వారా వారిలో ఉత్సాహాన్ని నింపారు.చిన్నారులకు సంతోషకరమైన, మరపురాని అనుభూతిని అందించడంతో పాటు యువతలో దయ, మానవత్వం, సామాజిక బాధ్యత, సమాజ భాగస్వామ్యం వంటి విలువలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు.వాలంటీర్లు చిన్నారులతో కలిసి సమయం గడుపుతూ నవ్వులు, ఆటలు, ఆనందాన్ని పంచుకున్నారు. సాధారణమైన ప్రేమాభిమానాలు, ఆప్యాయతతో కూడిన చిన్నచిన్న చర్యలు కూడా పిల్లల జీవితాల్లో మధురమైన జ్ఞాపకాలను మిగిల్చగలవని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.80కి పైగా నగరాల్లో సపోర్ట్ వింగ్స్ సేవలు సపోర్ట్ వింగ్స్ దేశవ్యాప్తంగా 80కి పైగా నగరాల్లో యువతను వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్న యువత ఆధారిత సంస్థగా పనిచేస్తోంది. నాయకత్వ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, వాలంటీరింగ్ అవకాశాలు, కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాల ద్వారా యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ.. సానుకూల సామాజిక మార్పుకు కృషి చేస్తోంది.ఈ సందర్భంగా సపోర్ట్ వింగ్స్ డైరెక్టర్ రాజ్‌లక్ష్మి బానిక్ మాట్లాడుతూ.. చిన్నచిన్న సంతోషకరమైన క్షణాలే పెద్ద చిరునవ్వులకు కారణమవుతాయని అన్నారు. 'లిటిల్ స్మైల్స్' ద్వారా వాలంటీర్లు చిన్నారులతో మమేకమై ఆనందాన్ని పంచుకునే అవకాశం పొందారని తెలిపారు. పిల్లలు విలువైనవారనే భావన కల్పించడం ద్వారా మరింత దయగల, మానవతా సమాజ నిర్మాణానికి అడుగులు పడతాయని పేర్కొన్నారు.యువతను సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ.. సేవాభావం, మానవత్వం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో 'లిటిల్ స్మైల్స్' కార్యక్రమం కీలకంగా నిలిచిందని సపోర్ట్ వింగ్స్ తెలిపింది.



## విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలి

**ఎస్ఎఫ్ఐ కంట్రోల్ అసిస్టెంట్ కనకలక్ష్మి వినతి పత్రం**



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట డిపో CA కనక లక్ష్మీకి వినతి పత్రం అందజేశారు అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట డివిజన్ అధ్యక్షుడు చెప్యాల సంతోష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లో ఉన్న మంగ్దపూర్ నుండి నర్మెట ఆపై నంగునూరు రావాల్సిన బస్సు ఈ మధ్యకాలంలో రావట్లేదని తెలిపారు. బస్సు రాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని అట్లాగే కాలేజ్ స్కూల్ విద్యార్థులకు సమయానికి బస్సు లేకపోవడంతో వారి స్కూల్ అట్లాగే కాలేజీ సమయానికి వారు చేరడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని వారు విజ్ఞప్తి తెలిపారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అప్పల ప్రణయ్ విష్ణు ప్రవీణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్-2 ట్రైనీ ఆఫీసర్ల సందర్శన



**ముద్ర ప్రతినిధి, మెదక్:** జిల్లాలోని వివిధ శాఖల కార్యక్రమాలపై ట్రైనింగ్ లో భాగంగా సర్దన పి.హెచ్.సి. పరిధిలోని హవేలి ఘన్పూర్ లో గ్రూప్ –2 ట్రైనీ ఆఫీసర్లు (తహశీల్దార్లు) సందర్శించారు. పి.హెచ్.సి.ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది విధులు, ఆశ కార్యకర్త సేవలు, ఏ.ఎన్.ఎం, సూపర్వైజర్, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్ ల విధి విధానాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న నిరంతర సేవల గురించి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఎస్. మదన్ మోహన్ వివరించారు. ఎం.ఎల్.హెచ్.పి.అర్. సమదానిక, హెల్త్ సూపర్వైజర్ టి.ఏ.సునంద, ఏ.ఎన్.ఎం.సునీత, ఆశ కార్యకర్తలున్నారు.

## పిఆర్సీ వెంటనే అమలు చేయాలి



**ముద్ర ప్రతినిధి, మెదక్:**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో కూడిన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఆరు విడుతల కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి గత మూడు నెలలుగా వేతనంలో నుంచి చికిత్సల కొరకు 1.5% శాతం మినహాయింపులు జరుపుతున్నప్పటికీ నేటికీ ఏ ఆసుపత్రి కూడా ఉచిత వైద్యం అందించడం లేదని వాపోయారు. ప్రభుత్వం తమ కార్యక్రమాలలో ఆరంభ శూరత్వం తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీకి హామీ ఇచ్చిన మేరకు ఆగస్టు 15 రోజు పిఆర్సి నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి విడుదల చేయాలని గతంలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రమైనటువంటి ఆంధ్రప్రదేశ్లో 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలంగాణలో కూడా వెంటనే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యకు గొడలి పెట్టగా మారిన జిఓ 25ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ సంగీత, మెదక్ మండల అధ్యక్షుడు నాగరాజు, టీఎస్ యుటిఎఫ్ మెదక్ మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ , జిల్లా కార్యదర్శి పోచయ్య పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం రైతులకు అవగాహన



**ముద్ర ప్రతినిధి, మెదక్:** తేనెటీగలు పెంపకం ద్వారా రైతులు స్వయం సమృద్ధి సాధించి ఆర్థిక లబ్ధి పొందే అవకాశం ఉందని హార్టికల్చర్ అధికారి మహేశ్వరి అన్నారు. మెదక్ జిల్లా రైతులకు జోగిపేట్ మండలం రామ్సాన్ పల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కల్పించారు. తేనెటీగలను ఎలా పెంచాలి, దానిలో రకాలు, తేనెటీగలకు అవసరమైన పంటల వివరాలను శిక్షకులు పరిపూర్ణ తెలియజేశారు. మహేశ్వరి మాట్లాడుతూ... కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రైతు తేనెటీగల పెంపకం ద్వారా తమ పంట పొలాల్లో దిగుబడి పెంచుకునే అవకాశం ఉంటుంది అన్నారు. తేనెటీగలు పాలినేషన్ చేయడం ద్వారా దిగుబడి గణనీయంగా పెడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా తేనెటీగల ద్వారా స్వచ్ఛమైన తేనె లభిస్తుందన్నారు. ఒక్క తేనెటీగ డబ్బా ద్వారా నెలకు మూడు కిలోల స్వచ్ఛమైన తేనె లభిస్తుందన్నారు. నేడు పూర్తిగా కల్తీయమైన ప్రపంచంలో స్వచ్ఛమైన తేనెకు డిమాండ్ ఉందన్నారు. తేనెటీగలు పెంచుకోవాలని ఆసక్తిగల రైతులు మెదక్ జిల్లా హార్టికల్చర్ అధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. ఆసక్తికర రైతులు ముందుకు వచ్చినట్లయితే ప్రభుత్వం ద్వారా సబ్సిడీ కూడా పొందవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి కీర్తన, మెదక్ జిల్లాకు చెందిన ఓత్సాహిక రైతులు పాల్గొన్నారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555